4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, శనివారం 21-11-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 144

"పైకో" వారి
నాణ్యమైన సందారాలు
సింబారు, రసం, కూరల పొడి మొదలైనవి.
శ్రీ కృష్ణా కాఫీ వర్క్స్
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ లో లభించును
ఫోన్: 74174 తంతి: "PAICO"

ఐసెన్‌హోవర్‌కు ఢిల్లీ పౌర సన్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 20

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు ఢిల్లీ కార్పొరేషన్ డిసెంబర్ 18 వ తేదీన రామలీల మైదానములో పౌరసన్మానం చెయ్యడానికి నిర్ణయించింది. అనారోగ్య కారణాల వల్ల కార్పొరేషన్ వారి ఆహ్వానాన్ని ఐసెన్ హోవర్ మొదట్లో నిరాకరించారట. చివరకు ఈ ఆహ్వానాన్ని అంగీకరిస్తూ అమెరికా అధ్యక్షుడి కార్యాన్ని ప్రధాని నెహ్రూగారు, మేయర్ త్రిలోక్‌చంద్ శర్మ గారలు కొద్ది రోజుల క్రితం అందజేయబడినదట.

ఈ సన్మానానికి 60 వేల రూపాయలు మంజూరు చేస్తూ, పది మంది సభ్యులతో సన్మానాల ఏర్పాట్లు చూచేందుకు ఒక ఉప సంఘాన్ని ఢిల్లీ కార్పొరేషన్ నియమించింది.

మాక్ మోహన్ రేఖనుంచి వెనక్కితగ్గాలన్న సూచనత్రోసివేత

ద్వితీయ శ్వేతపత్రంపై వచ్చే వారం లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 20

ఇండియా, చైనా సరిహద్దు సమస్యలను గురించి వచ్చే బుధ, గురువారాలలో లోక్‌సభ చర్చలు జరపుతుంది. ఈ మధ్య ఇండియా, చైనాల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలు భారత ప్రభుత్వం ప్రకటించిన ద్వితీయ శ్వేత పత్రం ఈ చర్చలలో ప్రధాన విషయాలుగా ఉండగలదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడిక్కడ ప్రకటించారు. ప్రధాని నెహ్రూ ఈ చర్చను ప్రారంభిస్తారు.

రాష్ట్రంలో కనీస వేతనాల సమస్య

27, 28 తేదీలలో సలహా సంఘ సమావేశం

హైద్రాబాద్, నవంబర్ 20

రాష్ట్రంలో కనీస వేతనాల సమస్యను పరిశీలించడానికి నియమించబడిన సలహాసంఘం ఈ నెల 27,28 తేదీలలో లేబర్ కమీషనర్ అధ్యక్షతను సమావేశం అవుతుంది. చర్మకార పరిశ్రమలోనూ, వ్యవసాయంలోనూ కనీస వేతనాలకు సంబంధించి సమర్పించబడిన నివేదికలపై చర్చలు జరుగుతాయి.

తృతీయ ప్రణాళిక ముసాయిదా

రెండు నెలల్లో సిద్ధం

భోపాల్, నవంబర్ 20

తృతీయ పంచవర్ష ప్రణాళిక తొలి ముసాయిదాను వచ్చే జనవరి ఆఖరుకుగాని, ఫిబ్రవరి మొదటి వారానికిగాని ప్లానింగ్ కమిషన్ తయారు చేయనున్నదని కేంద్ర ప్రణాళిక ఉప మంత్రి శ్రీ మిశ్రా నేడిక్కడ తెల్పారు.

ఈ ముసాయిదాను జాతీయ అభివృద్ధి మండలి పరిశీలించిన అనంతరం, పార్లమెంట్‌కు నివేదిస్తారట. బహుశా వచ్చే బడ్జెట్ సమావేశంలో పార్లమెంటుకు ప్లాను ముసాయిదా సమర్పణ జరగవచ్చును. ఇరవై నాలుగు క్రియాశీల బృందాలు తృతీయ ప్రణాళిక రచనకు సంబంధించి పని చేస్తున్నాయని శ్రీ మిశ్రా అన్నారు. వీటిలో నంత ఎక్కువగా క్రింది స్థాయిలోని ప్రజల అభిప్రాయాలు కూడా సేకరించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కూడా వారు వెలిబుచ్చారు.

బొంబాయి రాష్ట్ర విభజన

ఆస్తి, అప్పులు, సిబ్బంది పంపకానికి కమిటీల నియామకం

బొంబాయి, నవంబర్ 20

బొంబాయి రాష్ట్ర విభజన కృషిలో భాగంగా ఆస్తి, అప్పుల విభజన, సిబ్బంది పంపకం విషయాలు సారాంశంగా పరిశీలించి, వివరాలు తయారు చేసేందుకు రెండు కమిటీలను గత వారమే బొంబాయి ప్రభుత్వం నియమించినట్లు నేడిక్కడ తెలిసింది.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల మధ్య ఆస్తి, అప్పుల విభజన విషయకమైన కమిటీకి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ భట్టాచార్య గారధ్యక్షులుగా వుంటారు. సిబ్బంది పంపకం కమిటీకి ప్రధాన కార్యదర్శి శ్రీ మెనే అధ్యక్షులుగా వుంటారు.

మహారాష్ట్ర ప్రదేశ్ ఏర్పడిన అనంతరం, మహారాష్ట్ర శాసనసభ సమావేశం ఒకటి ప్రతి యేటా నాగపూర్‌లో జరిపే విషయం పరిశీలనలో వున్నదనీ, ఆ విధంగా విదర్భ ప్రాంతంలోని నాగపూర్ ప్రాముఖ్యాన్ని తగ్గించకుండా వుండాలనే ఆలోచన ఒకటి ఉన్నదట.

చైనా ప్రధాని లేఖకు నెహ్రూ సమాధానం

శాంతియుత సంప్రదింపులకు సంసిద్ధత: లడక్‌లో ఆక్రమిత ప్రాంతాలను ఖాళీ చేయాలని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 20

భారత, చైనాదేశాల మధ్య సరిహద్దు సంఘర్షణలనునివారించాలని చైనా ప్రధాని చౌఎన్-లై అభిప్రాయ పడనందుకు ప్రధాని నెహ్రూ హర్షాన్ని ప్రకటించారు. కాని ఇందుకుగాను చైనా తాను ఆక్రమించుకొన్న భారత భూభాగాలన్నిటినీ ఖాళీ చేసి వెళ్ళాలనీ, సరిహద్దు స్థాపరాల నుంచి ఉభయ దేశాలవారు కూడా గస్తీ దళాలను ముందుకు పంపకుండా ఉండాలని శ్రీ నెహ్రూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేశారు.

ప్రధాని చౌ ఎన్-లై గత 7 వ తేదీనాడు పంపిన లేఖకు శ్రీ నెహ్రూ పంపిన సమాధానం నేడు లోక్‌సభకు సమర్పించ బడింది.

ఉభయ దేశాల ప్రధానులు సమావేశం జరపాలన్న చౌ ఎన్-లై చేసిన ప్రతిపాదనతో అంగీకరిస్తూనే శ్రీ నెహ్రూ మొదట ఏదో "ఒక తాత్కాలిక ఒడంబడిక కుదుర్చుకోటానికి మనంకృషి జరపాలి" అని సూచించారు.

ఉభయ దేశాలు తమ సేనలను 20 కిలో మీటర్లు (12.5 మైళ్ళు) వెనక్కి పిలిపించు కోవాలని చౌ ఎన్-లై చేసిన ప్రతిపాదనను ప్రధాని త్రోసివేశారు. అందుకు బదులు మాక్ మోహన్ రేఖ వద్ద, యు. పి., హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, సిక్కిం సరిహద్దులలో ఉన్న ఉభయ దేశాల తనిఖీ స్థావరాలకు గస్తీ దళాలను పంపకూడదని ఆదేశాలివ్వాలని సూచించారు.

లడక్‌కు సంబంధించి నంత వరకు చౌ ఎన్-లై వాదాన్ని ఖండిస్తూనే శ్రీ నెహ్రూ చైనా వారు తమ సేనలను భారత దేశం ప్రచురించిన పటాలలో చూపిన సరిహద్దు రేఖకు తూర్పు వైపునకు వెనక్కి రప్పించుకోవాలని అందుకు బదులుగా 1956 లో చైనా ప్రచురించిన పటాలలో చూపిన సరిహద్దు రేఖకు పశ్చిమం వైపునకు ఇండియా తన సేనలను ఉపసంహరించుకొంటుందని ప్రతిపాదించారు. ఈ ఉభయ రేఖల మధ్య భూభాగంలో జన నివాసం ఏమీ లేదు గనక అక్కడ పరిపాలనా నిబ్బందిని ఉంచవలసిన అవసరం లేదని శ్రీ నెహ్రూ తెలిపారు.

ప్రస్తుతం చైనా వారు లడక్‌లో చాలా పెద్ద భాగాలను ఆక్రమించుకొని ఉన్నారు గనక ఈ ప్రతిపాదనను అంగీకరించినట్టయితే అక్సాయి చిన్ ప్రాంతంలో తాము నిర్మించిన రోడ్డుతోసహా ఈ ప్రాంతం అంతటి పైన చైనా తన దురాక్రమణకు స్వస్తి చెప్పవలసి ఉంటుంది. అయితే ఇండియా ఈ ప్రాంతాన్ని వెంటనే స్వాధీన పరచుకోదు.

లాంగ్జూ భారత భూభాగంలోఉన్నదని ప్రధానా నెహ్రూ పునరుద్ఘాటించారు. ఏదేమైనప్పటికీ ఇండియా అధీనంలోనుంచి ఆ గ్రామాన్నిచైనా వారు బలవంతంగా స్వాధీన పరచు కొన్నారు గనక, ఆలాటి దురాక్రమణకు తలబగ్గే తాత్కాలిక ఒడంబడిక దేనికీ ఇండియా అంగీకరించ జాలదని ఆయన స్పష్టీకరించారు.

దక్షిణాదిన లోక్‌సభ సమావేశాలు

ఆచరణ సాధ్యం కాదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 20

హైద్రాబాద్‌లోగాని, బెంగుళూరులోగాని, లోక్‌సభ సమావేశాలలో ఏటేటా ఒక సమావేశం జరపాలనే అనధికార తీర్మానాన్ని లోక్‌సభ నేడు నిరాకరించింది.

స్వతంత్ర సభ్యుడు ప్రకాశవీర శాస్త్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానం ఆచరణ యోగ్యం కాదనీ, పార్లమెంట్, ప్రభుత్వాల సక్రమ కార్యవిధాన నిర్వహణకు భంగకరమనీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాగారన్నారు.

ఐసెన్‌హోవర్ పర్యటన బృందం

ట్రూమన్‌ను కలుపుకోవడం సాధ్యం కాదని ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 20

తన విదేశ యాత్రలో తనతో మాజీ అధ్యక్షుడు ట్రూమన్‌ను వెంటబెట్టుకొని వెళ్ళడం ఆచరణ సాధ్యం కాదని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అన్నారు.

సెనెటర్ థామస్‌డుడ్ చేసిన సూచనకు సమాధానంగా ఐసెన్‌హోవర్ పై విధంగా చెప్పినట్లు డుడ్ ప్రకటించిన ఉత్తర ప్రత్యుత్తరాల వల్ల తెలుస్తున్నది. డుడ్ చేసిన సూచన హర్షించదగినదే అయినప్పటికీ తన ప్రయాణానికి ముందు సెనెటులోని అన్ని పార్టీల నాయకులతోనూ సంప్రదించ నున్నందు వల్ల ఈ సూచనను అమలు చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

రైళ్ళలో చోరీలు

నిరోధానికి ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 20

రైళ్ళలో దొంగతనాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ మానవాజ్‌ఖాన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఈ సందర్భంలో వచ్చిన ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇస్తూ రాత్రి ప్రయాణీకుల బళ్ళన్నిటిలోనూ రక్షక దళాలు పంపబడుతున్నాయనీ, ఈ రక్షక దళాలు సాధారణంగా స్త్రీల పెట్టెలకు ప్రక్కగా ఉన్న పెట్టెలలో ఉంచే ఏర్పాట్లు జరిగాయని తెలియజేశారు.

ఆహార మండలాలు

ప్రభుత్వ విధానం గురించి త్వరలో పార్లమెంట్ చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 20

భారత దేశం అంతటినీ ఒకే ఆహార మండలంగా పరిగణించే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆహార ఉపమంత్రి శ్రీ థామస్ నేడు లోక్ సభలో అన్నారు. దక్షిణ ఆహార మండలం మొత్తంగా ఆహార విషయంలో అదనపు మండలం కావడం వల్లను, కేరళ, మైసూర్ రాష్ట్రాల తరుపును, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు తీర్పు గలుగుతున్నందున దక్షిణ రాష్ట్రాల ఆహార మండలం ఏర్పాటైందని మంత్రి గారు మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఎక్కువ మంది సభ్యులు ప్రశ్నలు వేయడానికి ఉద్యుక్తులైనందున ఈ విషయం అర్ధగంట చర్చ జరపవచ్చునని స్పీకర్ సూచించారు. అసలు ఆహార విషయమై సమగ్ర చర్చకే ప్రభుత్వం సిద్ధపడుతున్నదని శ్రీ థామస్ సభకు తెలిపారు.

ప్రభుత్వ వ్యాపార పథకంలో మార్పులు

పరిశీలన జరుగుతున్నట్టు లోక్ సభలో ఆహార ఉప మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 20

రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొనవలసి వచ్చిన కష్టాలను దృష్ట్యా ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపార పథకాన్ని ప్రభుత్వం సవరిస్తున్నదని ఆహార వ్యవసాయ శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడు లోక్ సభలో అన్నారు.

అయితే ఈ పథకానికి స్వస్తి చెప్పటం జరిగిందనటం మాత్రం న్యాయం కాదని శ్రీమతి మహీదా అహమద్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు ఈ విషయం పై చాదస్తపు వైఖరిని కాక ఆచరణ సాధ్యమైన వైఖరిని అవలంబిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రభుత్వ వ్యాపారానికి, ఆహార మండలాల పద్ధతికి ఎలా పొసగుతుందని శ్రీమతి అహమద్ అడిగారు.

శ్రీ థామస్ సమాధాన మిస్తూ ప్రభుత్వ వ్యాపారానికి సంబంధించిన పథకం మొట్టమొదటిసారి సభలో ప్రకటించి నప్పుడే సుశిక్షితమైన పరిపాలనా వ్యవస్థ, తగినంత ధాన్యం సిల్వ చేయగల శక్తి, అవసరానికి ఆదుకోటానికి నిల్వలు లేక పోతే కష్టాలు ఎదుర్కొవలసి వస్తుందన్న విషయం వివరించ బడిందని అన్నారు.

తర్వాత బయటపడిన విషయం మరొకటి ఉన్నదని ఆయన అన్నారు. నిల్వధాన్యాన్నిహస్తగతంచేసుకోవటం, అందుకే పథక మంతా ఇప్పుడు సవరించబడు తున్నది అని ఆయన అన్నారు.

ఆహార మండలాల నిర్మాణం విషయంలో పలువురి అభిప్రాయాలు పలు రకాలుగా ఉన్నాయని ఆయన మరో ప్రశ్నకు సమాధాన మిస్తూ అన్నారు. ఈ విషయం పై యింకా చర్చలు జరగటం అవసరమని భావించ బడింది. తర్వాత ఆంధ్ర, మద్రాస్, మైసూర్, కేరళ రాష్ట్రాలతో కూడుకొన్న దక్షిణ ఆహార మండలాన్ని అలాగే ఉంచాలని నిశ్చయించ బడింది. బెంగాల్, ఒరిస్సాలను కలిపి తూర్పు ఆహార మండలం ఏర్పరచాలనే విషయం పరిశీలించ బడింది. కాని తుది నిర్ణయం గైకొనబడ లేదు.

రూపాయి కరెన్సీ దిగుమతిపై నిర్బంధాలు

బొంబాయి, నవంబర్ 20

ఇండియాలోకి విదేశాల నుండి వచ్చే ప్రయాణీకులు 75 రూపాయలకు మించి రూపాయి కరెన్సీని వారితో తెచ్చుకోడానికి వీలులేకుండా కరెన్సీ నిబంధనలను భారత ప్రభుత్వం దృఢతరం చేసినట్లు రిజర్వు బ్యాంకు అధికార ప్రతినిధి నేడు తెల్పారు.

నెహ్రూ ప్రసంగాలు

భారత-చైనా మైత్రికి హానికరమట

పెకింగ్ పత్రికల వైఖరి

హాంగ్‌కాంగ్, నవంబర్ 20

చైనా, ఇండియా సరిహద్దు వివాదంపై ప్రధాని నెహ్రూ ఇటీవల చేసిన ప్రసంగాలన్నిటినీ పీకింగ్ పత్రికలు నేడు ప్రచురించినట్టు నవ చైనా వార్తా సంస్థ తెల్పుతున్నది.

ఈ ప్రసంగాలలో నవంబర్ 16 వ తేదీన ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన కూడా ఉన్నది. ఆ ప్రకటనలో ప్రధాని సరిహద్దు వివాదాల పరిష్కారానికి తీసుకోదగు చర్యల గురించి చర్చలు జరపటానికి అంగీకరించారు. కాని చౌఎన్-లై ప్రతిపాదనలు "ఆచరణ సాధ్యంగా లేవని" అన్నారు.

లడక్ సంఘటన తర్వాత సరిహద్దు వివాదాన్ని గురించి ప్రధాని చేసిన 8 ప్రసంగాలను పత్రికలు సమగ్రంగా ప్రచురించినవి.

లోహియా పార్టీ జాతీయ మహాసభలు

హైద్రాబాద్, నవంబర్ 20

అఖిల భారత సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభలు డిసెంబర్ 29 నుండి 31 వరకు ఈరోడ్డుకు 15 మైళ్ళదూరంలో అన్నచెన్నిమలై గ్రామంలో జరుగుతాయి. 600 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన నున్నట్లు పార్టీ కార్యాలయం నేడు ప్రకటించింది.

సరిహద్దుల రక్షణకు సైనిక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 20

భారత దేశం సరిహద్దులను, విశేషించి ఉత్తర సరిహద్దులను రక్షించడానికి తీసుకొనవలసిన విధి చర్యలను గురించి భారత సైన్యాధిపతి శ్రీ తిమయ్య నేడిక్కడ జరిగిన సైన్యాధికారుల సమావేశంలో వివరించారు.

ఈ ధర్మాన్ని నెరవేర్చడానికి అవసరమైన ఇంజనీరింగ్ నిర్మాణాలను గురించి శ్రీ తిమ్మయ్య వెల్లడించినట్లు తెలుస్తున్నది.

వేరొ ప్రాంతంలోనూ, ఇతర

(మిగతా 4వ పేజీలో)

ముఖ్యమంత్రిత్వం: శ్రీ అల్లూరి వైఖరి

("ఆంధ్రజనత" విలేఖరి)

హైద్రాబాద్, నవంబర్ 20

ముఖ్య మంత్రి పదవిని ఆశించే వారిలో కాని, ఆ పదవికి పోటీచేసే వారిలో కాని తాను లేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో స్పష్టం చేశారు. అయితే తానొక సుశిక్షితుడైన సైనికుని వంటి వాడిననీ, ఏ బాధ్యత నిర్వర్తించడానికైనా సంసిద్ధంగా ఉన్నాననీ కూడా ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడుగా వెళ్లనున్నందువల్ల భావి ముఖ్య మంత్రి ఎవరు కాగలరన్న విషయంలో విలేఖరులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

విలేఖరి: మిమ్మల్ని ఆ పదవి స్వీకరించమని అహ్వానిస్తే మీరు అంగీకరిస్తారా?

శ్రీ రాజు: అదంతా ఊహాగానం నేను ఆ పదవిని ఆశించే వారిలోనూ, ఆపదవికై పోటీ చేసే వారిలోనూ లేనని మాత్రమే నేను మీకు చెప్పగలను.

అఖిలభారత కాంగ్రెస్ సంఘాధ్యక్ష పదవికి శ్రీ సంజీవరెడ్డిని స్వీకరించడం ద్వారా, ఆయన రాష్ట్రంలో ఆయన నాయకత్వం క్రింద సాధించిన సర్వతోముఖాభివృద్ధిని అగ్ర నాయకత్వం గుర్తించిందని శ్రీ అల్లూరి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఎవరినైనా నిశ్చయించడం అంత కష్టమైన విషయం కాదని ఆయన అన్నారు. ప్రతి వారూ ఈ బాధ్యతను శ్రీ సంజీవరెడ్డి పైనే ఉంచారని శ్రీ అల్లూరి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పదవీ విరమణ చేస్తున్న ముఖ్యమంత్రి మాత్రమే కాక అఖిల భారత కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు కూడా కానున్నందువల్ల ఈ విషయంలో నిర్ణయం చెయ్యవలసిన బాధ్యత ఆయనదేనని శ్రీ రాజు అన్నారు.

న్యూఢిల్లీ, నవంబర్ 20

వచ్చే నెల 15వ తేదీ నుంచి, ఈజిప్టుకు కన్సూల్ చేయబడిన పార్శెల్సు విమానాలలో పంపే ఏర్పాట్లు పోస్టల్ శాఖాధికారులు చేశారు

సహకార సేద్యంపై విమర్శలు

మంత్రితో సహా కొందరు కాంగ్రెస్ సభ్యులను మందలింపు

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, నవంబర్ 20

కాంగ్రెస్ సంస్థ ఆమోదించిన సహకార సేద్యం మొదలైన ఇతర విధానాలను బహిరంగంగావిమర్శించినందుకు ఒక మంత్రితో సహా కొందరిని మందలించడం జరిగింది.

నాగపూర్ తీర్మానాలకు వ్యతిరేకంగా కొందరు మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించడం క్రమబద్ధమేనాలని కొందరు విలేఖరులడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి నేడీ విషయాన్ని వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రాథమిక సిద్ధాంతాలను కాంగ్రెస్ వాదులు వ్యతిరేకించడం సమంజసంకాదనీ, అటువంటి ఉదంతాలు తనకు తెలిసినప్పుడు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకొని రావడం జరిగిందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ప్రభుత్వ వ్యాపారం విషయంలోనూ, సహకార వ్యవసాయ క్షేత్రాల విషయంలోనూ కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకించినవారిలో వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డినికూడా పేర్కొనడం జరిగింది.

రేపటితో అధ్యక్షపదవీ కాలం పూర్తి కానున్న శ్రీ రంగారెడ్డి గత సంవత్సరంలో జరిగిన కార్యకలాపాలను సమీక్షించారు. కాంగ్రెస్ వాదులు చాలా ఉత్సాహంతో పనిచేస్తున్నారన్న విషయాన్ని ఈ మధ్య జరిగిన కాంగ్రెస్ ఎన్నికలు స్పష్టంచేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్తులనూ కాంగ్రెస్ కైవశం చేసుకొనడం తథ్యమని కూడా ఆయన అన్నారు.

అంతర్ రాష్ట్రాలల యువజనోత్సవాలు

హైద్రాబాద్, నవంబర్ 20

1959-60 సంవత్సరానికి ఆంధ్ర సాంస్కృతికోత్సవ సంఘాలకు ఎన్నికలు ఈ నెల 22 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నారాయణగూడాలోని న్యూ సైన్సు కాలేజీలో జరుగుతున్నాయని అధ్యక్షులు శ్రీ వి. మధుసూదనరెడ్డిగారు ప్రకటించారు.

నేడే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, నవంబర్ 20

శ్రీ సంజీవ రెడ్డి స్థానే కొత్త నాయకుడిని ఎన్నుకొనటానికి గాను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ డిసెంబర్ 30వ తేదీన సమావేశ మౌతున్నది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నేడు విలేఖరులకు తెలియ జేశారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించినప్పటికీ ఆ తర్వాత కూడా అసెంబ్లీలో తన సభ్యత్వాన్ని ఉంచుకుంటానని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేటి ఉదయం నగరానికి రావటంతో రేపు జరుగనున్న పి.సి.సి. అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి భారీయెత్తున సంభాషణలు ప్రారంభమైనాయి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి అధికార భవనంలో ఈ ఎన్నికల కోలాహలం అధికంగా ఉంది. మంత్రులూ, కాంగ్రెస్ నాయకులూ ఇద్దరిద్దరూ, ముగ్గురు ముగ్గురు చొప్పున ఈ ఎన్నిక విషయంలో చర్చలు కొనసాగిస్తున్నారు.

పి. సి. సి. అధ్యక్ష పదవిని స్వీకరించ వలసినదిగా సూచనలు వచ్చినప్పటికీ, చాలా యేళ్లు తాను ఆ పదవిలో ఉన్నానన్న కారణంపై వాటిని తిరస్కరించానని శ్రీ అల్లూరి అన్నారు. తాను పి. సి. సి. అధ్యక్షుడు కావటం, కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్న ఎ. ఐ. సి. సి. తీర్మాన లక్ష్యానికి వ్యాఘాతం కలిగించినట్టు కాకుండని కూడా ఆయన అన్నారు.

"వెనకటి పాత వాళ్లే తిరిగి వచ్చి పదవులను ఆక్రమించు కుంటున్నారనే అభిప్రాయాన్ని యువకులలో నేను కలిగించ కూడదు" అని అన్నారు శ్రీ అల్లూరి.

కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరిస్తే ఉత్తమంగా ఉంటుందని ఆయన అన్నారు. ఆయన హరిజనుడు కూడా కావడం వల్ల ఈయన ఎన్నిక మరింత ఉత్తమంగా ఉంటుందని కూడా శ్రీ అల్లూరి అన్నారు. ఆ యనను ఒప్పించడానికి కృషి జరుగుతున్నదనీ, ఆయన దీనికి అంగీకరించ గలరనే తాను భావిస్తున్నాననీ శ్రీ అల్లూరి అన్నారు.

"శ్రీ సంజీవయ్య అధ్యక్షుడు కావడం శుభ సూచన. ఆయన యువకుడు. శక్తివంతుడు. అనుకూల తత్వం కలవాడు. మంచివక్త. ఆయన హరిజనుడు కావడం మరో విశేషం" అన్నారు శ్రీ అల్లూరి.

శ్రీ సంజీవయ్య వరుసగా నాలుగు మంత్రి వర్గాలలో సభ్యుడుగా ఉన్నారనీ, అటువంటి వ్యక్తి అధ్యక్ష పదవికి అత్యంత అర్హుడనీ శ్రీ అల్లూరి అన్నారు.

ఏ సమస్యయం జరిగినా ఏకగ్రీవంగా జరుగుతుందని శ్రీ అల్లూరి అన్నారు. పోటీలు, తగవులూ పడే రోజులు గడచిపోయాయనీ, ఐకమత్యాన్ని సాధించడంలో ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందనీ ఆయన

(మిగతా 4వ పేజీలో)

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, నవంబర్ 20

నేటి ప్రారంభ ధర	33.24
నిన్నటి ముగింపు ధర	33.23

1959 నవంబర్ 27 వ తేదీనాడు
జెమినీ సర్కస్
చూడాలని నిర్ణయించుకోండి
(మూడు దేశాలలో ప్రఖ్యాతి గాంచినది)
ఇదివరకు సమర్పించని సరిక్రొత్త ఐటములు
గోషామహల్ స్టేడియంలో
ప్రతిచోట బ్రహ్మాండమైన ప్రదర్శనమని మన్ననల నందుకున్నది
చూచినవారందరూ మెచ్చుకున్నారు.....చూచి మీరే తెల్సుకోండి
27-11-59 న — రాత్రి 9-00 గంటలకు ఒక ప్రదర్శన మాత్రమే
తరుణం జారవిడువకండి!
PRIDE OF INDIA GEMINI CIRCUS

వికారి నామ సంవత్సరం
శనివారం, నవంబర్ 21, 1959
కార్తీక బహుళ షష్ఠి
షష్ఠి రా॥ 12-30
పుష్య రా॥ 11-38
వర్జ్యం ఉ॥ 6-29 మొ॥ 8-12 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

శనివారం, నవంబర్ 21, 1959

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి బొంబాయిప్రభుత్వం అడ్డు తగులుతున్నదని వచ్చిన వార్తలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణా వారికి ఆందోళన కలిగించటం సహజం.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అయితే పోచంపాడు ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే పూర్తి అయినది. దానికి సంబంధించిన సాంకేతిక పరిశీలనలు పూర్తయినట్టు, నిర్మాణ కార్యక్రమం వచ్చే సంవత్సరం ప్రారంభం కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రకటించారు. ఈ ప్రకటన అంతో సంతోషాన్ని, ఉత్సాహాన్ని రేకెత్తించినది. ప్రాజెక్టు నిర్మాణానికి ఇంత ప్రయత్నం జరగన తర్వాత ఇప్పుడు బొంబాయి ప్రభుత్వం దీనికి అభ్యంతరం లేవదీయటం చాలా సంతాపకరమైన విషయం.

బొంబాయి ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పటానికి కారణం ఏమిటో ఆ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇటీవల వివరించారు. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం వల్ల గోదావరి జలాలను వినియోగించుకోవటానికి బొంబాయి ప్రభుత్వం తల పెట్టిన పథకం పూర్తిగా దెబ్బతింటుందని ఆయన అన్నారు. బొంబాయి ప్రభుత్వం ఆరు ప్రాజెక్టులను తల పెట్టిందనీ, వీటిలో కొన్ని ఇదివరకే ప్రారంభించబడ్డాయనీ, మిగిలిన వాటిని తృతీయ ప్రణాళికలో ప్రారంభించాలని అనుకుంటున్నామనీ సదరు ప్రతినిధి వివరించారు.

అంతర్ రాష్ట్ర నదీ జలాల వినియోగం విషయంలో వివిధ రాష్ట్రాలు ఈ విధంగా పరస్పరం తగాదాలు పడటం హర్షించదగిన విషయం కాదు. దీనిని బట్టి చూస్తే, అసలు మన ప్లానింగే లోప భూయిష్టంగా ఉన్నట్టు తోస్తున్నది. కేంద్రం ఈ విషయంలో తగు శ్రద్ధ వహించకపోవటం వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు చాలా నష్టం జరుగుతున్నది. తుంగభద్ర నదీ జలాల వినియోగం విషయంలో మైసూర్ లేవదీసిన వివాదం వల్ల ఆలంపురం, గద్వాల తాలూకా ప్రజలకు ఎన్నాళ్ళనుంచో వారుఎదురుచూస్తున్న నీటి పారుదల సౌకర్యాలు లభించకుండా పోతున్నవి. ఈ వివాదం ఇప్పటికీ ఇంకా పరిష్కారం కాలేదు. మొన్న నగరంలో జరిగిన ఉభయ రాష్ట్రాల మంత్రుల సమావేశంలో కూడా ఒడంబడిక కుదరలేదు. గోదావరి నదీ జలాల పంపకం విషయంలో నేమి, తుంగభద్ర నదీ జలాల వినియోగం విషయంలో నేమి, కేంద్ర ప్రభుత్వమే పూనుకొని ఏదో ఒక శాశ్వత పరిష్కారాన్ని కుదర్చవలసి ఉన్నది. ముఖ్యంగా గోదావరీ నదీజలాల సద్వినియోగానికి సమగ్ర పథకం రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు గాఢంగా వాంఛిస్తున్నారు. గోదావరి నదిపై అనేక ప్రాజెక్టులు నిర్మించటానికి అవకాశం ఉన్నది. ఈనదిపై వీలైనన్ని ప్రాజెక్టులు నిర్మించటం అవసరం కూడా. ఆటువంటప్పుడు, పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వం అడ్డు తగలవలసిన పనిలేదు. పరస్పర అంగీకార యోగ్యమైన కార్యక్రమాన్ని రూపొందిస్తే అందరికీ మంచిది.

పంచాయతీ సమితుల ప్రముఖ బాధ్యత

శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

వరంగల్, నవంబర్ 19

ఆంధ్ర ప్రభుత్వం దేశంలో ప్రప్రథమంగా అమలు చేసిన వికేంద్రీకరణ విధానం వల్ల, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ బాధ్యత పంచాయతీ సమితులకు సిద్ధించిందని, ఈ బాధ్యతను పంచాయతీ సమితులు సంతృప్తికరంగా నిర్వహించాలనీ, కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న వరదన్నపేటలో అన్నారు.

శ్రీ సంజీవయ్య వరదన్నపేట బ్లాకు సమితికి ప్రారంభోత్సవం చేశారు. సామాన్య ప్రజానీకపు జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తల పెట్టిన వివిధ కార్యక్రమాలలోనూ ఉత్సాహంతో పాల్గొనాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గాంధీజీ కలలు గన్న ఆర్థిక స్వరాజ్యం సాధించాలంటే దరిద్రాన్నీ, అవిద్యనూ, అనారోగ్యాన్నించి పారద్రోలాలని అన్నారు. వర్ణవ్యవస్థ అభివృద్ధి నిరోధకంగా ఉంది కనుక దానిని తొలగించాలనీ, అస్పృశ్యతను పారద్రోలాలనీఆయనఅన్నారు. వరదన్నపేట బ్లాకు సమితి అధ్యక్షుడు శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. ఆ తరువాత శ్రీ సంజీవయ్య కొడకండ్ల బ్లాకు సమితికి కూడా ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతీ సమితులు

హైద్రాబాద్, నవంబర్ 19

గద్వాల పంచాయతీ సమితి అధ్యక్షులుగా శ్రీ కె. ఆర్. భూపాల్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు ఎన్నికైనారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు పంచాయతీ సమితి అధ్యక్షురాలుగా శ్రీమతి జి. కృష్ణవేణమ్మ ఎన్నికైనారు.

సిద్దిపేట తాలూకాలోని నాన్-బ్లాక్ పంచాయతీల నుంచి జిల్లా పరిషత్ సభ్యులుగా ఈ దిగువ వారు ఎన్నికైనారు:

దుద్దెడ: శ్రీ డి. నరసింహారెడ్డి (కాం).
సిద్దిపేట: శ్రీ కె. యెల్లారెడ్డి (కాం)

ఆంధ్రప్రదేశ్ హోటల్ పనివారి మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

హైద్రాబాద్, నవంబర్ 20

వచ్చే నెల 19, 20వ తేదీలలో రాజధాని నగరంలో జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ హోటల్ వర్కర్స్ యూనియన్ మహాసభలను ఏర్పాట్లు చేసే విషయంఆలోచించేందుకు జంటనగరాల హోటల్ వర్కర్ల సంఘాల కార్యవర్గాల సమిష్టి సమావేశం బుధవారం జరగింది. కె. యల్. మహేంద్ర అధ్యక్షులు, సలాంపహైదీ కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

ఆంధ్ర, తెలంగాణా షాపు గుమాస్తాల చట్టాలను సమన్వయ పరచాలనీ, హోటల్, సినిమా, ప్రెస్సు వర్కర్లకు కనీస వేతనాల నిర్ణయానికి సంఘాలను నియమించాలని కోరారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

దేవరకొండ, నవంబర్ 17

అవినీతి, ఆశ్రిత పక్షపాతములు కాంగ్రెస్ సంస్థను ఆరోపిస్తూ చందుపేట మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ రంగారెడ్డి రాజీనామా యిచ్చారు.

హైద్రాబాద్ జట్టు గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 18

ఢిల్లీ క్లాత్‌మిల్స్ ఫుట్‌బాల్ పోటీలలో హైద్రాబాద్ సెంట్రల్ పోలీస్ జట్టు నేడు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ జట్టును ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించినది.

తుకేర్ గ్రామ్‌లో శ్రీ నగేష్‌కు ఘనస్వాగతం

కరీంగంజ్, నవంబర్ 19

అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేష్‌కు ఈరోజున తుకేర్‌గ్రామ్ వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు. ప్రజలంతా పరస్పరం అన్నదమ్ములుగా ఉండాలని శ్రీ నగేష్ ఉద్బోధించారు. తుకేర్‌గ్రామ్ ఇటీవలి వరకు పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న సంగతి పాఠకులకు విదితమే.

ఇండియా-పాకిస్తాన్ ఆర్థిక సమస్యలు

లోక్ సభలో శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక వివాదాలను గురించి ఉభయ దేశాల అధికారులూ వచ్చే నెల ప్రారంభంలో చర్చించగలరని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్ సభలో వెల్లడించారు. పాకిస్తాన్ ఇవ్వ దేలిన అప్పు మొత్తానికి సంబంధించిన అంకెలను ఉభయ దేశాల అధికారులు పరిశీలించ గలరని కూడా ఆయన అన్నారు.

నేపాలోప్రవేశంపై నిర్బంధాలు

డాక్టర్ లోహియా విమర్శ

గౌహతి, నవంబర్ 19

నేఫా ప్రాంతంలోకి భారత ప్రజల ప్రవేశంపై నిర్బంధాలు విధించటం ద్వారా భారత ప్రభుత్వం చైనావారు ఆ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడటానికి అవకాశాలు కల్పిస్తున్నదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

అణ్వస్త్ర నిషేధానికి భారత దేశం కృషి

ఘన విజయాన్ని సాధించిందని సమితి

రాజ్యాల ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 19

అణ్వస్త్ర నిషేధానికి భారత ప్రతినిధి వర్గ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి ఆమోదించడం తో, 1954 నుంచి ఈ విషయంలో చేస్తూరాకు చేస్తున్న భారత దేశానికి ఇది ఘన విజయమనీ వివిధ దేశాల ప్రతినిధులు అభివర్ణించారు.

ఇండియా ప్రతిపాదించిన తీర్మానం ముసాయిదానుఅప్పుడు భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా ఉన్న శ్రీ కృష్ణ మేనన్ సిద్ధపరిచారు. అణ్వస్త్రాలను కలిగియున్న మూడు ప్రధాన రాజ్యాలు అణ్వస్త్ర ప్రయోగాలను విరమించాలనీ ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేయబడింది అంతే గాకుండా జెనీవాలో ఈ విషయంలో సమాలోచనలు జరుపుతున్న వారు తమ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని కూడా ఈ తీర్మానం లభింప జేసింది

నిన్న భారతదేశ ప్రతినిధి శ్రీ ఝా ఈ తీర్మానాన్ని 82 రాజ్యాలకు సభ్యత్వం ఉన్న ఈ సంఘంలో ప్రవేశపెట్టారు. ఒకరి తర్వాత ఒకరుగా అన్ని దేశాల వారూ ఈ తీర్మానాన్ని సమర్థించారు. సహారాలో త్వరలో అణ్వస్త్ర ప్రయోగాలను జరపాలని తలపోస్తున్న ఫ్రాన్స్ మాత్రం ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసింది.

గత సంవత్సరంలో కూడా భారత దేశం ఇటువంటి తీర్మానాన్నే ప్రతిపాదించగా 41 మంది అనుకూలంగానూ, 27 మంది వ్యతిరేకంగానూ ఓటు చేశారు. 14 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

సరిహద్దు రక్షణ విషయంలో ఆందోళన అనవసరం

ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 19

లడక్, నేఫా ప్రాంతాలలో చైనా దురాక్రమణను తొలగించి, దేశ ప్రాంతీయ ప్రతిపత్తిని కాపాడగల శక్తి ఇండియాకు ఉన్నదని తమ విశ్వాసమైనట్టు ప్రధాని నెహ్రూ నేడు విదేశ వ్యవహారాల సంయుక్త పార్లమెంటరీ సలహా కమిటీలో అన్నట్టు తెలుస్తున్నది.

చైనా చర్యలను గురించి అనవసరంగా ఆందోళన చెందవలసిన అవసరం కాని, భారత రక్షణ దళాలు దేశాన్ని రక్షించలేవేమోనని భయపడవలసిన అవసరం కాని ఏ మాత్రం లేదని ఆయన అన్నారు. దేశరక్షణ శక్తి చాలా వరకు పారిశ్రామికోత్పత్తిపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు అందుకు దేశాన్నిత్వరితగతిని పారిశ్రామికీకరించాలని ఆయన అన్నారు

గురించి ప్రస్తావించి ఆ సమావేశం అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగిందని, ఈ రాజ్యాల మధ్య సహకార భావం కూడా స్పష్టంగా కనిపించిందనీ ఆయన అన్నారు. లాన్స్‌డౌన్ ఇచ్చటి నుండి విమానంలో కరాచీ వెళ్ళి నవంబర్ 23 నాటికి ఢిల్లీ చేరతారు

షిల్లాంగ్ సమీపంలో చిన్న విమానాశ్రయ నిర్మాణం

షిల్లాంగ్, నవంబర్ 19

షిల్లాంగ్‌కు సుమారు 3 మైళ్ళ దూరంలో చిన్న విమానాలు దిగటానికి వీలైన ఒక విమానాశ్రయం నిర్మాణం త్వరలో ప్రారంభించబడుతుందని నేడిక్కడ విశ్వసనీయంగా తెలిసినది.

ఈ విమానాశ్రయానికి అస్సాం ప్రభుత్వం స్థలాన్ని ఉచితంగా ఇచ్చినది. నేఫా అధికారులు నిర్మాణం సాగిస్తున్నారు.

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం

చైనా ఆక్రమణను గురించి చర్చించవచ్చని లాన్స్ డౌన్ సూచన

కలకత్తా, నవంబర్ 19

కేవలం చైనా దురాక్రమణను గురించి చర్చించడానికి కామన్వెల్తు ప్రధానులు సమావేశం కావడం లేదనీ, అయితే సందర్భవశంగా ఈ సమస్యపై కూడా చర్చ జరిగే అవకాశం లేకపోలేదని బ్రిటిష్ విదేశాంగ శాఖ ఉపమంత్రిలార్డ్ లాన్స్‌డౌన్ నేడిక్కడ అన్నారు

ఈయన కొలంబో రాజ్యాల సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి వర్గ నాయకుడుగా పాల్గొని నేడు విమానంలో తిరిగి ఇక్కడకు వచ్చారు.

సరిహద్దు సమస్యలు కామన్వెల్తు సమావేశంలో చర్చకు రావడమన్నది భారత ప్రభుత్వం ప్రతిపాదిస్తేనే జరుగుతుందని ఆయన అన్నారు.

కొలంబో రాజ్యాల సమావేశాన్ని

కాలింపాంగ్‌లో శాంతి భద్రతలు

సంతృప్తికరంగా ఉన్నాయని ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, నవంబర్ 19

కాలింపాంగ్ ప్రాంతంలోనూ పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రాంతాలలోనూ శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు. కాలింపాంగ్‌లో చైనావారు, టిబెట్ దేశస్థులు, ఇతర దేశాలకు చెందిన వారూ చాలా మంది ఉన్నారు. కనుక వారిపై ప్రభుత్వం ఒక కన్ను వేసి ఉంచుతున్నదని ఆయన అన్నారు. కలకత్తా నగరంలో చైనా దేశస్థుల సంఖ్య కొద్దిగా పెరిగిందనీ, ప్రస్తుతం నగరంలో 6 వేల మంది చైనా వారు చెప్పులు కుట్టడం, లాండ్రీ వృత్తి మొదలైన పనులు చేస్తున్నారనీ ఆయన అన్నారు.

చౌ ఎన్-లైకు ఆహ్వానం

బ్రిటిష్‌పార్లమెంట్‌లో సభ్యుని సూచనకు నిరాకరణ

లండన్, నవంబర్ 19

ప్రాచ్యదేశాల సమస్యలనూ, ఇండియా, చైనా సరిహద్దు సమస్యలనూ గురించి చర్చించడానికి చైనా ప్రధానిని బ్రిటన్‌కు ఆహ్వానించాలని లిబరల్ పార్టీ సభ్యుడు హెరాల్డు డేవిస్ చేసిన సూచనను బ్రిటిష్ హోమ్ శాఖా మంత్రి బట్లర్ నేడు తిరస్కరించారు.

బట్లర్ మాట్లాడుతూ ఇండియా చైనా సరిహద్దు సమస్య ఆ రెండు దేశాల ప్రధానులకుమాత్రమే సంబంధించిన విషయమని వివరించారు.

నిరాయుధీకరణ సంఘం

పొడిగించాలని సమితిలో ఇండియా తీర్మానం

న్యూయార్క్, నవంబర్ 19

ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ సంఘం పదవీ కాలాన్ని పొడిగించాలని కోరుతూ ఇండియా, యుగోస్లావియాలు సంయుక్తంగా ఒక తీర్మానాన్ని నేడు జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి. సమితిలోని 82 రాజ్యాలకు సభ్యత్వంగల ఈ సంఘం ఈ సంవత్సరాంతంతో రద్దు కావలసి ఉన్నది.

అణ్వస్త్ర నిషేధ సమస్య

జెనీవా, నవంబర్ 19

అణ్వస్త్ర ప్రయోగాల నిషేధంపై తరిఖీ జరపటానికి నియమించే 7 రాజ్యాల తనిఖీ సంఘంలో ప్రాక్పశ్చిమ దేశాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలని రష్యా ఈ రోజున మరోసారి కోరినది

ఐస్‌లాండ్ ప్రభుత్వం రాజీనామా

రేకజావిక్, నవంబర్ 19

ఐస్‌లాండ్‌లో శ్రీ హెమిల్‌జాన్‌సన్ ప్రభుత్వం స్వతంత్ర పార్టీ సహాయంతో 11 నెలలపాటు అధికారం చెలాయించిన తర్వాత నేడు రాజీనామా ఇచ్చినది.

మాస్కోకు గినీ అధ్యక్షుని రాక

మాస్కో, నవంబర్ 19

రష్యా ప్రభుత్వ ఆహ్వానంపై గినీ అధ్యక్షుడు సెకొటురే నేడు మాస్కోకు విమానంలో వచ్చారు. విమానాశ్రయంలో ఈయనకు ప్రధాని కృశ్చేవ్, అధ్యక్షుడు వొరోషిలోవ్, ప్రముఖులు ఆయనకు స్వాగత మిచ్చారు. ఈయన రష్యాలో 8 రోజులపాటు పర్యటిస్తారు. మాస్కో పత్రికలన్నీ ఈయన గౌరవార్థం విందులనూ, జీవిత చరిత్రనూ ప్రచురించి ఆఫ్రికాలో సహజీవన, తాటస్థ్య విధానాలను అనుసరిస్తున్న ప్రముఖ రాజకీయ వేత్తగా ఈయనను వర్ణించాయి

రిమాండ్‌లో సింహళ మాజీ మంత్రిణి

కొలంబో, నవంబర్ 20

నిన్న అరెస్టు చేయబడిన సింహళ మాజీ మంత్రిణి విమలా విజయవర్ధనే ఆర్థిక మంత్రి స్టాన్లీ డిజోయసా అన్న యఫ్ ఆర్. డిజోయసాలను నవంబర్ 30 వ తేదీ వరకు రిమాండ్‌లో ఉంచవలసిందిగా నిన్న రాత్రి మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

మాజీ ప్రధాని బండారనాయకే హత్యా విచారణ సందర్భంలో వీరు అరెస్టు చేయబడ్డారు.

శ్రీమతి బండారనాయకేకు పోటీ

సిలోన్ పార్లమెంటు ఎన్నికలు

కొలంబో, నవంబర్ 19

రానున్న పార్లమెంటు ఉప ఎన్నికలలో స్వర్గీయ బండారనాయకే సతీమణి సిరిమావోకు వ్యతిరేకంగా పోటీచేయటానికి శ్రీమతి డేవిడ్ సిల్వా అనే శ్రీ తన నామినేషన్ దాఖలు చేసినది.

బండారనాయకే ప్రధానిగా ఉన్నప్పుడు తమిళ, సింహళ భాషావర్గాల మధ్య కలహాలను పురస్కరించుకొని అత్యావసర పరిస్థితి ప్రకటించటం, ఆ సందర్భంలో అనేకమందిని అరెస్టు చేయటం జరిగింది. అందుకు నిరసనగా శ్రీమతి సిల్వా ఎన్నికలలో పోటీ చేస్తున్నది. శ్రీమతి బండార నాయకే ఏకగ్రీవంగా ఎన్నుకో బడుతుందనీ రాజకీయ వర్గాలవారు మొదట భావించారు.

పెన్సిలిన్ ఇంజక్షన్లు

డాక్టర్లకు ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 20

రోగులకు అత్యవసరమైతేనే పెన్సిలిన్ ఇంజక్షన్లను ఇవ్వాలనీ, అదైనా తరచుగా ఇవ్వకూడదనీ ప్రభుత్వం వైద్యులను హెచ్చరించిందని ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కర్మార్కర్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

పెన్సిలిన్ ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే పార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిపాఠీ మొన్న మరణించారన్నవిషయం వాస్తవమేనా అని శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ప్రశ్నకు శ్రీ కర్మార్కర్ ఈ విధంగా సమాధానం చెప్పారు.

కీర్తిశేషులు శ్రీ త్రిపాఠీ కొలది రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నారనీ, పెన్సిలిన్ తన తత్వానికి పడుతుందా అని ఆయనను ప్రశ్నించగా పడుతుందని ఆయన జవాబు చెప్పారనీ శ్రీ కర్మార్కర్ వెల్లడించారు. తాను పెన్సిలిన్ ఇంజక్షన్ అనేకసార్లు తీసుకున్నట్లు కూడా శ్రీ త్రిపాఠీ అన్నారట. దానిపై వైద్యులు ఆయనకు పెన్సిలిన్ ఇంజక్షన్ ఇచ్చారనీ, దురదృష్టవశాత్తూ ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే ఆయన మరణించారనీ శ్రీ కర్మార్కర్ వెల్లడించారు.

జయప్రకాశ్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

యూరప్, పశ్చిమాసియా పర్యటనకై జయప్రకాశ్ నారాయణ్ ఈ రోజు సాయంకాలం ఇక్కడి నుంచి బయల్దేరి వెళ్లారు.

తిరిగి వచ్చేటప్పుడు డిసెంబర్ 14 వ తేదీ నాడు ఆయన కరాచీలో ఆగి అక్కడ పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్‌తో చర్చలుజరుపుతారు. డిసెంబర్ 15 వ తేదీ నాడు ఆయన స్వదేశానికి తిరిగి వస్తారు.

టర్కీలో భూకంపం

ఇస్తాన్‌బుల్, నవంబర్ 19

నేటి రోజున ఇస్తాన్‌బుల్, ఇజ్మీర్ మొదలైన పట్టణాలలో పెద్ద భూకంపం వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ భూకంప కేంద్రం ఇస్తాన్‌బుల్ నుంచి 2 వందల మైళ్ళ దూరంలో ఉండవచ్చని కండిల్లి పరిశోధన శాలవారు ప్రకటించారు. ఈ భూకంపం రావడానికి ముందు భూగర్భం నుంచి చిత్ర విచిత్రమైన ధ్వనులు వినిపించినట్లు తెలుస్తున్నది.

పారిస్, నవంబర్ 17

సహారాలో ఫ్రాన్స్ జరపబోయే అణ్వస్త్ర ప్రయోగాలు భూగర్భంలో కాక ఆకాశంలో జరపబడతాయని ఫ్రెంచి అణుశాస్త్రజ్ఞుడు ఫ్రాన్సిస్ పెరిన్ నేడు వెల్లడించారు.

కాలింపాంగ్‌లో భారత వ్యతిరేక ప్రచారం

తీవ్ర చర్యలు తీసుకొన బడగలవని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 19

కాలింపాంగ్ ప్రాంతంలో తీవ్రంగా జరుగుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తీవ్ర తరమైన చర్యలను తీసుకొనగలదని ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో వివరించారు.

ఈ విషయంలో అనేక మంది సభ్యులు కురిపించిన ప్రశ్నల వర్షానికి సమాధానం చెపుతూ, సాధారణంగా ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఆ విషయాన్ని అందుకు సంబంధించిన దేశ రాయబార కార్యాలయం దృష్టికి తీసుకొని రాబడుతుందని ప్రధాని అన్నారు ఈచర్యవల్ల ఫలితం కలుగకపోతే అభ్యంతరకరమైన పత్రాలను స్వాధీనం చేసుకొనడం జరుగుతుందనీ, ఆ తరువాత తీసుకొనవలసిన చర్యలను సభలో వివరించడం సమంజసం కాదనీ ఆయన అన్నారు.

ఇంతకు ముందు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కాలింపాంగ్ ప్రాంతంలో చైనా రాయబార కార్యాలయం భారతదేశ సమైక్యతకు భంగకరమైన ప్రచారం సాగిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తగు చర్యలను తీసుకుంటున్నదని వివరించారు.

సంపాదక లేఖలు

బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు

ఆర్యా! ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ నుండి చెన్నూరు రూటులో 4 బస్సులు కలవు ఇచ్చటి ప్రయాణీకులకు ఈ బస్సులు చాలడం లేదు. ఒక్కోసారి బస్సు కొరకు 4, 5 గంటల వరకు వేచి ఉండవలసి వస్తున్నది. ఆ బస్సు కూడా దొరకకపోయినచో తిరిగి 4, 5 గంటలు వేచి యుండవలసి వచ్చును ఆ నాలుగు బస్సులు కూడా సరియైన కాలమునకు రావు. ఇచ్చటి ప్రయాణీకులు చాలాఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్సులు నడచు రోడ్డు కూడా ఏమీ బాగు లేదు. కంకరరాళ్లు పైకి పొడుచుకొని వచ్చినవి. దీనితో బస్సులో కూర్చున్న ప్రయాణీకులకు చాలా అసౌకర్యంగా నున్నది. ఈ రూటులో బస్సులను పెంచడం చాలా అవసరం.

దండెపల్లి, జె. దేవేందరరావు.

* * *

స్కూలు ఫైనల్ పరీక్షలు: ప్రయివేట్ అభ్యర్థులు

ఆర్యా! నవంబర్ 19వ తేదీ ఆంధ్రజనత సంపాదక లేఖలో ప్రచురించిన స్కూలు ఫైనల్ పరీక్షలకు దరఖాస్తులు పంపుకొనే తేదీ పొడిగించ వలసినదిగా శ్రీ సత్య ప్రియారావు వ్రాసారు. ఇదింతే నా సమర్థనీయం. ఎందుకంటే గెజిట్‌లో ఆలస్యంగా ప్రకటితమవడం ఒకటి. రెండవది ఆలస్యంగా ప్రకటితమైన గెజిట్‌లు మరీ ఆలస్యంగా ఎమ్. ఎల్ ఏ. లకు సైతం పంపిణీ అవటం. మూడవది అతిముఖ్యమైనది గెజిట్‌లు అందరికీ అందుబాటులో ఉండవు. ముఖ్యంగా పల్లెటూళ్ళలోవారికిలభ్యమవటం కష్టం. దరఖాస్తు గడువు డిసెంబర్ 15 వరకైనా పొడిగించగలరని ఆశిస్తున్నాను.

హైద్రాబాద్, నాగేశ్వరరావు.

డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజి నుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE,
(AJH) JULLUNDUR CITY.

"స్వర్గం నుంచి వచ్చిన ఓ గంధర్వ కన్యలారా, మీ గాంధర్వ కళాసారాన్ని హృదయ కుసుమం విప్పి మా పై పోయుడురు గాక" అని ఈ కవి అంటున్నాడు.

వి. శాంతా రామ్ వారి
Hs Rajkamal
నవరంగ్
టెక్నికలర్
సంధ్య, మహీపాల్, వందన, ఆగా
14 వ వారం!
ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న చిత్రం
ప్రభాత్
హైదరాబాద్
ఫోన్: 34543
ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30
ఫ్రీ పాసులు చెల్లవు.

అన్ని బజారులలో రబ్బరు ముద్రలకై
సుందర అండ్ కో
సుల్తాన్ బజార్, హై. ఫోన్: 816
జిల్లాల ఆర్డర్లు వి. పి. పి. ద్వారా.

రు. 6/ కు వాచి

15 జ్యూయల్స్ రిస్టు వాచీ 5 ఏండ్ల గ్యారంటీతో రు. 6-కు మా చెయిన్ సిస్టమ్ స్కీంద్వారా దొరుకును. పోస్టేజి అదనం. మా కామినీ సెంటును ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. నేడే వ్రాయండి:
London Commercial Co.
P. B. 2 (W-55) Amritsar.

8 వ సంయుక్త వారం!
తర్వాత చిత్రం
నూర్ మహల్-అంబర్‌పేట
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి
మనోరమ
కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం
తర్వాత చిత్రం
చిత్ర-సికింద్రాబాద్
ఇప్పుడు నడుస్తోంది
జి. ఆర్. టాకీస్-హనుమకొండ
త్వరలో
భారత్ టాకీస్-మహబూబ్‌నగర్
తీరందాజ్-కరీంనగర్
సెలెక్ట్-బోలారం
— ఉదయశ్రీ ఫిల్మ్ —
[Nima]

8వ సంయుక్త వారం!
ఈగల్ ఫిలిమ్స్ వారి
ఉజాలా

మాలాసిన్హా, షమ్మీకపూర్, రాజ్‌కుమార్, పద్మకుమ్, ధూమల్, లీలాచిట్నీస్.
సంగీతం: శంకర్ జైకిషన్
రాయల్ అలంకార్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(Trupix)-మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్-

14 వ సంయుక్త వారం!
శ్రీ వెంకట రమణా ఫిలిమ్స్ వారి
బాలనాగమ్మ
అంజలి, రామారావు, రంగారావు, రేలంగి, రాజసులోచన
రీగల్-హైదరాబాద్ శ్రీసాయి-బోలారం
ఆటల సమయాలు: 3-30, 6-00 9-30
రాజరాజేశ్వరి-మల్కాజ్‌గిరి
[Nima] — శ్రీ వేణుగోపాల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

4 వ సంయుక్త వారం!
నగీనా ఫిలిమ్స్ వారి
సట్టా బాజార్
మీనాకుమారి, బలరాజ్ సాహ్నీ, జానీవాకర్, సురేష్, విజయచౌదరి
లిబర్టీ-హైదరాబాద్ సాదియా-బోరంగాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
[Trupix] — శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్ —

ఎక్కువ పుష్టిగా ఉండే ఆరోగ్యమైన కోళ్ళు మరియు ఎంతో మంచి పెద్ద గుడ్డులు...



మిండిఫ్ అధిక సంబంధమగు అతనపు ఆహారము. అది కోళ్ళ ఎక్కువ పుష్టిగా ఉండుటకు మరియు కోడి గుడ్డుని ఎంతో రుచిగా, పెద్దవిగా ఉండుటకు కోళ్ల పెంపకములో వినియోగపడు తుంది. మిండిఫ్‌లో శ్లేష్మము, ఫోస్ఫరస్, మేంగనీస్ మరియు ఐరన్ రాతి లవణములున్నాయి. ఈ రాతి లవణముల కోళ్ల పెంపకములో మరియు కోళ్ల ఎక్కువ గుడ్డుల పెట్టుటలో మంచి లవణపైనవిగా మీకు కోళ్ల పుష్టిగా ఉంచుటకు కేవ గుడ్డుల పెద్దవిగా ఉంచుటకు మిండిఫ్ మంచి తోడ్పడుతుంది.

మిండిఫ్

కెమికల్ మ్యాన్యుఫాక్చరింగ్ వర్క్స్, మద్రాస్.

గుర్తుంచు కొనండి, సూపర్ . మిండిఫ్ కలపండి

ఆరోగ్యమైన మరియు ఎక్కువ కోడి గుడ్డులు పొందుటకు ఒక పరుచు. పెద్ద మరియు చిన్నపక్షులకు ఇవ్వండి.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(వ్యవస్థాపన : 1906)

అనుమతి పొంది జారీ చేయబడిన చందా పెట్టుబడి	రు. 5,50,00,000
చెల్లించబడిన పెట్టుబడి	రు. 3,00,00,000
రిజర్వు నిధులు	రు. 3,10,00,000

ప్రధాన కార్యాలయము : మహాత్మా గాంధీ రోడ్, ఫోర్టు, బొంబాయి.
దేశంలో అన్ని పోర్టు, ముఖ్య పట్టణాలలోను శాఖలు గలవు.

ఇతర దేశాలలో ఉన్న శాఖలు :
లండన్-17. మూర్‌గేట్, లండన్ ఇ. సి 2.
ఏడెన్, దార్-ఇస్-సలాం, జపాన్, కంపాలా-కరాచీ, ముంబాసా, నైరోబి, బసారా, సింగపూర్, టోకియో.
ప్రపంచమంతటా కరెస్పాండెంట్లు గలరు.

—: డైరెక్టర్లు :—

సర్ కోవస్‌జీ జహాంగీర్, బారోనెట్ కె. సి. ఐ. ఇ. కె. సి. ఐ ఇ. చైర్మన్
(శ్రీ) ఎ. డి. షరాఫ్, వైస్ చైర్మన్ (శ్రీ) మదన్ మోహన్ మంగళ్ దాస్
(శ్రీ) అంబాలాల్ సారాభాయ్ (శ్రీ) ఎస్. కె. పెటిగరా
(శ్రీ) రామ్‌నివాస్ రామ్‌రాయ్ (శ్రీ) మోహన్ ప్రసాద్ గోయంకా
(శ్రీ) భగవాన్ దాస్ సి. మెహతా (శ్రీ) జయసింహ విఠల్ దాస్
(శ్రీ) కృష్ణరాజ్ ఎమ్. డి. థాకర్‌సే (శ్రీ) శేఖర్ లాల్ మెహతా

* సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లపై వడ్డీ సంవత్సరమునకు 2 1/2%
* ఫిక్స్‌డ్, షార్టు డిపాజిట్స్, డిపాజిట్స్-నోటీసు మీద సమంజసమైన నిబంధనలపై తీసుకొన బడును.
* ఆకర్షణీయమైన రేట్లపై మూడు, ఐదు సంవత్సరాల క్యాష్ సర్టిఫికెట్లు జారీ చేయబడును.
* వివిధ సైజులలో సేఫ్ డిపాజిట్ లాకర్లు దొరక గలవు.

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.
దయచేసి దర్యాప్తు చేయండి: హైద్రాబాద్ (ద) శాఖ:
4-3-329. సుల్తాన్ బజార్, హైద్రాబాద్. ఫోన్: 4093.

ఎమ్. ఎస్. ఖేర్‌వాలా, ఏజంటు, హైద్రాబాద్. టి. ఆర్. లాల్‌వాని, జనరల్ మేనేజర్.

(A. A.)

పురాణ యోధుల ప్రతిభ

బాల చిత్రాల ద్వారా ప్రచారం జరగాలని అనంతశయనం గారి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 16

పురాణ యోధులు శ్రీ రాముడు, రాణాప్రతాప్ సింహ, శివాజీ మున్నగు వారల జీవితగాథలను, వారి విరోచిత కృత్యాలను వివరించే ఉత్తమ చిత్రాల ప్రచారం ద్వారా మన బాలబాలికల జీవితాలలో ఆ పురాణయోధుల ధైర్య సాహసాలు, ఉత్తమ గుణగణాలు నాటుకు పోయేట్టు చూడాలని లోక్ సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు ఉద్బోధించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర సమాచార మంత్రి శ్రీ కేస్కర్ భారతీయ భాషలలో బాలల చిత్రాలు తీసే ఉద్యమానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు లభించ గలదన్నారు. వివిధ వయోబృందాల పిల్లలకు అర్థమయ్యే విధంగా వేర్వేరు చిత్రాలు తీయడం కూడా మంచిదని వారు సూచించారు.

ఈ నెలాఖరున బ్రస్సెల్సులో జరుగనున్న అంతర్జాతీయ బాలల చిత్ర నిర్మాతల సమావేశానికి భారత ప్రతినిధిగా వెళ్తున్న శ్రీ మహేంద్రనాథ్ గౌరవార్థం వీడ్కోలు సభ జరిగింది. ఆ సభలో పైసూచనలు జరిగాయి.

యుగోస్లావియా పరిపాలనా వ్యవస్థ

భారతీయ ఉద్యోగుల పరిశీలన

బెల్గ్రేడ్, నవంబర్ 19

యుగోస్లావియాలోని స్థానిక పరిపాలనా వ్యవస్థను పరిశీలించ డానికి ఇద్దరు భారతీయ ఉద్యోగులు నేడిక్కడకి వచ్చారు. వీరు పది వారాల పాటు ఈ దేశంలో పర్యటించి ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరుపుతారు. ప్రస్తుతం మరో భారతీయ వ్యవసాయ నిపుణుల బృందం కూడా యుగోస్లావియాలోని వ్యవసాయ విధానాలను పరిశీలన చేస్తున్నది.

మరికల్లు లో పశువుల ఆస్పత్రి

దేవరకద్రి, నవంబర్ 20

మరికల్లు గ్రామంలో గత ఆదివారం పశువుల ఆస్పత్రి ప్రారంభింపబడినది. గ్రామ పంచాయతీ బోర్డు ప్రజల తరపున 300 రూపాయలు విరాళము, ఆస్పత్రిపెట్టడానికి ఇల్లుఉచితంగా యిచ్చే పద్ధతిన యిక్కడ యీ పశువుల ఆస్పత్రి ఏర్పాటైనది.

నెహ్రూ జన్మ దినోత్సవాలు

నిజాంకాలేజి సాలార్‌జంగ్ హాలులో శ్రీ వి. బి. రాజు అధ్యక్షతన నెహ్రూ జయంతి జరిగింది. నెహ్రూ జాతీయ వాదం గురించి పరిశోధనలు చేస్తున్న లెక్చరర్ రాజూర్కర్ నెహ్రూ ప్రజాస్వామిక వాదియని, జాతీయ వాదియని ఉద్ఘాటించారు. పంచశీల జనకులుగా శ్రీ వి. బి. రాజుగారు నెహ్రూను ప్రశంసించారు.

* * *

నెహ్రూ నగర్

నెహ్రూనగర్ మహిళా సేవా సంఘం అధ్వర్యాన బాలల ఉత్సవము శ్రీ వల్లూరి బసవరాజు అధ్యక్షతన జరిగింది సభానంతరం జవహర్‌లాల్ నెహ్రూ జీవితకథకుసంబంధించిన ఫిల్ము ప్రదర్శనం జరిగింది.

* * *

మేడ్‌చల్

పట్టణంలోని విద్యా సంస్థలన్నింటి సంయుక్త యాజమాన్యాన నెహ్రూ జయంతి జరిగింది. ప్రభాతభేరి, జాతీయ పతాక వందనం అనంతరం శ్రీ రాధాకృష్ణ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. బేసిక్ ట్రెయినింగ్ స్కూలులో అంతర్జాతీయసోదరత్వానికిసంబంధించిన పఠన కేంద్రాన్ని హెడ్మాష్టరు శ్రీ పి.వి. రామకృష్ణరావు ప్రారంభించారు. బ్లాకు డెవలెప్ మెంట్ ఆఫీసరు జవహర్ కోపరేటివ్ ఎంపోరియమును ప్రారంభించారు.

* * *

చిక్కడ్ పల్లి

శాసన సభ్యురాలు శ్రీమతి యల్లా ప్రగడ సీతాకుమారి అధ్యక్షతన ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ జయంతిజరిగింది. కార్పొరేషన్ కౌన్సిలర్ శ్రీ జి. దానయ్య నెహ్రూ ప్రతిమకు పుష్పమాల వేశారు. చిరంజీవులు సుమిత్ర, శీలాదేవి, పెంటమ్మ అరుణరేఖ నృత్య ప్రదర్శనం చేశారు. ఈశ్వరరాజు, కె. వెంకటస్వామి, డేవిడ్ గారలు సభలో ప్రసంగించారు.

* * *

ఆర్మూరు

హైస్కూల్ విద్యార్థులు నెహ్రూ జయంతి సందర్భంగా గ్రామంలో ఊరేగింపు చేశారు. ఊరేగింపు అనంతరం హెడ్మాష్టరు శ్రీ రంగనాయుడు అధ్యక్షతన సభ జరిగింది. సభలో "చాచా నెహ్రూ" జీవిత విశేషాలను గురించి పలువురు ప్రసంగించారు.

* * *

సింగరేణి

కొత్తగూడెం బొగ్గుగనుల ఆసుపత్రి ఆవరణలో నెహ్రూ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంలో ప్రసూతి, శిశుపోషణ వార్డుకు ప్రారంభోత్సవం జరిగింది. 182 వేల రూపాయలతో ఈ వార్డు నిర్మాణం జరిగింది.

* * *

నిజామాబాద్

శ్రీ మాణిక్యం గుప్త అధ్యక్షతన నెహ్రూ జయంతి సభ జరిగింది. స్కూలు పిల్లలకు చంద్రశేఖర గుప్త గారు మిఠాయిలు పంచిపెట్టారు.

* * *

తెల్లాపురం

సంగారెడ్డి తాలూకా తెల్లాపురం గ్రామంలో నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులు ఊరేగింపు జరిపారు. శ్రీ వెంకటరెడ్డిగారి అధ్యక్షతన సభ కూడా జరిగింది. సభానంతరం పిల్లలకు మిఠాయిలు పంచారు.

* * *

మట్టంపల్లి

హుజూర్‌నగర్ తాలూకా మట్టంపల్లిలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి, కార్మిక మంత్రి సంజీవయ్య గారల సమక్షంలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల ఉత్సవం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి మంత్రులకు స్వాగతం చెప్పారు.

* * *

రామ గుండం

రామగుండం బాలమందిరం సభ్యులు ఉదయం పుర వీధులలో పుష్పవం చేశారు. శంకరయ్యగారి అధ్యక్షతనసభ జరిగింది. పిల్లలకు మిఠాయిలు పంచారు వినోద కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

* * *

అనంత సాగర్

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం వైభవంగా జరిగింది. ప్రభాత భేరి తరువాత ప్రధాని నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి ఊరేగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యన్. మాణిక్యరెడ్డి జండా వందనం చేశారు.

* * *

రావంచ

స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధాని నెహ్రూజన్మదినోత్సవం వైభవంగా జరిగింది. ప్రభాత భేరి, పతాక వందనం, శ్రీ ఎడ్ల రామచంద్రారెడ్డిఅధ్యక్షతను బహిరంగసభజరిగాయి. మధ్యాహ్నం ప్రధాని నెహ్రూ పటంతో ఊరేగింపు జరిగింది.

17 యేళ్ల యువతి ఆత్మహత్య

హైద్రాబాద్, నవంబర్ 19

నగరంలో ఒక ఉపాధ్యాయుని కూతురు వరలక్ష్మి అనే 17 సంవత్సరాల అమ్మాయి హుసేన్ సాగర్ చెరువులోపడి ఆత్మహత్య చేసుకొన్నట్టు తెలుస్తున్నది. వరలక్ష్మి నిన్న సాయంకాలం దేవాలయానికని చెప్పి ఇంటి నుంచి బయల్దేరినది. తిరిగి ఇంటికి రాలేదు. ఈరోజు ఉదయం పోలీసులు హుసేన్ సాగర్‌లో ఆమె శవాన్ని కనుగొన్నారు. శవం అంత్యక్రియల కోసం ఆమె బంధువులకు అప్పగించబడినది.

వరకట్నం తీసుకునే వారికి తీవ్ర శిక్ష

పార్లమెంట్ సెలెక్టు కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబర్ 19

వరకట్నం తీసుకునే వారికి తీవ్రమైన శిక్ష విధించాలని పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సెలెక్టు కమిటీ సిఫార్సు చేసినది.

కమిటీ నివేదిక లోక్‌సభకు నేడు సమర్పించబడింది.

రావల్పిండి, నవంబర్ 19

పాకిస్తాన్ లో తొలి ఉక్కు యంత్రాగారం కరాచీలో నెలకొల్పాలని మంత్రి వర్గ ఉప సంఘం నేడు నిర్ణయించినది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం. 4255

శుక్రవారం, నవంబర్ 20-11-59

సన్న బియ్యము	75-0-0	88-0-0
దొడ్డు బియ్యము	57-0-0	59-0-0
అక్కుల్లు బి॥	61-8-0	63-0-0
19 నెం. బియ్యము	59-4-0	64-0-0
గొట్టె బియ్యము	57-8-0	---
తెల్ల జొన్నలు	50-0-0	52-8-0
చట్టి "	40-0-0	43-0-0
పచ్చ "	36-0-0	38-0-0
పసుపు	110-0-0	130-0-0
ఎర్ర కందులు చి॥	50-8-0	---
పెసలు	47-0-0	50-0-0
మినుములు	49-13-0	50-0-0
శనగలు	44-0-0	44-8-0
ఉలవలు	31-0-0	---
తెల్లము	60-8-0	76-0-0
మిర్చి	240-0-0	304-0-0
చింత పండు	170-0-0	215-0-0
ఉల్లిగడ్డ	18-0-0	24-0-0
గోధుమలు	86-0-0	90-0-0
కుసుమలు	54-0-0	55-0-0
నువ్వులు	86-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	58-0-0	59-0-0
ఇలాతిపలుకు పె॥	97-0-0	---
ఆముదాలు	63-0-0	65-0-0
పత్తిగింజలు	35-8-0	---
నూనె	16-2-0	---
కందిపప్పు పె॥	85-0-0	88-0-0
కందిపప్పు చి॥	75-0-0	84-0-0
మినప పప్పు	70-0-0	74-0-0
పెసర పప్పు	70-0-0	72-0-0
శనగ పప్పు	40-0-0	54-0-0
సిరిశనగ పప్పు	78-0-0	81-0-0
లంక పప్పు	53-0-0	56-0-0
ధనియాలు	135-0-0	165-0-0
ఇలాతికాయ	48-0-0	63-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజారు, హైద్రాబాద్-ద.

తేజాపు బంగారం	124-50
కిసాన్ మార్క్ బిళ్లలు	124-75
వెండి తు॥ 100 కి	208-50
వెండి తు॥ 1 కి	2-09
నవరసు	80-50

ప్రకటన

ఇందు మూలమున సమస్త జనులకు తెలియ చేయటం ఏమనగా, జడ్‌చర్ల శ్రీమతి మరియంబాయ్ భర్త ఆరం యిస్మాయిల్ షుకూర్ గారికి వనపర్తి రోడ్ (మదునాపురం) గ్రామంలో జుమ్మా మశీదు యెదురుగా వారికి ఉన్న స్థలం, మరియు బావిని మేము కొన్నాము. సదరు భూమిపైన వారి వారసులకే కాని, యితరులకే కాని యెట్టి అభ్యంతరాలైన ఉన్న యెడల ఒక వారం రోజులలో వచ్చి తెలుపుకొన గలరు. మేము పైభూమిని రిజిష్టర్ చేయించుకొందుము. వారం రోజులుదాటిన తర్వాత వచ్చే యెట్టి అభ్యంతరాలు చెల్ల నేరవు

ఇట్లు,
లగిశెట్టి బాలీశ్వరయ్య శెట్టి,
జనరల్ మర్చంట్స్,
వనపర్తి రోడ్ C.R.Ly.
మహబూబ్ నగర్ జిల్లా.

దగ్గవద్దు!

జెఫ్‌రాల్ సేవించండి ఇది తక్షణం నివారించును

'ZEPHROL'
trade mark brand
జెఫ్‌రాల్ కాఫ్ సిరప్
M&B

నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాసు • న్యూ ఢిల్లీ

'అనాసిన్'

పొదుపైన కుటుంబ ప్యాకెట్

మీకు సొమ్మును ఆదాజేయును

అనాసిన్ అందలి 4 మందులతో చాలా మేలైనది

మీరు 'అనాసిన్' 32 బిళ్లలుగల చోర - నిరోధక సీసా కొనే ప్రతి మాటూ మీకు 25 నయాపైసలు ఆదాయగును — కుటుంబములకోసం ప్రత్యేకంగా రూపొందించబడినది. అనాసిన్‌లో మీకు అతివేగంగను, పూర్తిగాను నొప్పిని నివారించుటకు వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగు మందులు వున్నవి. 'అనాసిన్' (1) తల నొప్పి, జలుబులు, జ్వరము, పల్లు నొప్పి, వాళ్ల నొప్పులను వేగముగా నివారించును. (2) నరముల పోట్లను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును. (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. 'అనాసిన్' అందరి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా శ్రేష్ఠమైనది. 'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD. TEL. 2. 45

నేడే చూడండి! నేడే చూడండి!!

మీరు మంచి తలిదండ్రు లనిపించుకోవాలన్నా, మీరు మంచి ఉపాధ్యాయు డనిపించుకోవాలన్నా ఈ చిత్రాన్ని చూడకుండా జారవిడువకండి

పద్మినీ పిక్చర్స్ వారి

స్కూల్ మాస్టర్

(హిందీ)

(పిల్లల రామాయణ బ్యాలెట్ గేవాకలర్‌లో)

షకీల్, కామినీ కదమ్, బి. సరోజాదేవి, రాధాకిషన్, రాజాగోసావి, ఉల్హాస్, లలితాపావర్, డేవిడ్, ఎమ్. వి. రాజమ్మ, బి. ఆర్. పంతులు



నిర్మాత, దర్శకుడు బి.ఆర్. పంతులు — సంగీతం వసంత్ దేశాయ్ — పాటలు ప్రదీప్

అశోక్ హైద్రాబాద్ (Trupix) — రాజేశ్వర్ సికింద్రాబాద్ — స్టేట్ బౌరంగాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

- ఈస్టు ఇండియా విడుదల -

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

మీరనుకుంటున్నట్టు నిజంగా ఇతడు దుర్మార్గుడు కాదు...మీ నగరంలో నేరాలు చేయడానికి కూడా రాలేదు. అయినా అందరి ఆదరాన్ని చూరగొంటున్నాడు

సాహిణీ ఆర్టువారి

బండ రాముడు

దర్శకుడు పి. పుల్లయ్య — సంగీతం దక్షిణామూర్తి

ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రాజేశ్వరి, పేకేటి, రమణారెడ్డి, చదలవాడ, నాగయ్య, రేలంగి.

కమల్-హైదరాబాద్ చిత్ర-సికిందరాబాద్ లక్ష్మి-వరంగల్

ఆటల సమయాలు: 3-00, 6-00, 9-30.

— పూర్ణ రిలీజ్ —

[Nima]

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ-చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు గాను నమోదైన ప. వ. శాఖ కంట్రాక్టర్ల నుంచీ, ప్రసిద్ధ సంస్థల నుంచీ సీలు వేసిన టెండర్లు కావలెను:--

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు ముత్తం	కంట్రాక్టు స్వభావం	టెండరుతో పాటు చలాను రూపంలో ఇవ్వ వలసిన బయానా ధనం	టెండరు పత్రాల ఖరీదు	పని పూర్తి చేయవలసిన గడువు
1.	రాజేంద్ర నగర్ వద్ద ఇంజనీరింగ్ పరిశోధన శాఖ నిమిత్తం భవనాల నిర్మాణం. గ్రూప్ నెం. 1 (సాయిల్ మెకానిక్స్ కొరకు ఒక పరిశోధన శాల, ఫౌండేషన్ ఇంజనీరింగ్ కొరకు మరొకటి)	రూ. 1,32,500/-	పీస్ వర్క్ కె. 2 ఫారం పై	3314/-	12.00 + అ. ప. 0.24 న. పై.	పది నెలలు
2.	డిటో.....డిటో..... గ్రూప్ నెం. 2. (ఒక వర్క్ షాపు, ఒక గ్యారేజ్ యూనిటు, 13 నిపుణత గల పనివారల ఇండ్లు, 2 సైపిస్టులు-క్లర్కుల ఇండ్లు)	1,20,100/-	,,	3003/-	,,	,,
3.	డిటో.... .....డిటో..... గ్రూప్ నెం. 3. (మూడు పరిశోధనాధికార్ల ఇండ్లు, 5 సహాయ పరిశోధనాధికార్ల ఇండ్లు)	1,34,800/-	,,	3370/-	,,	,,
4.	డిటో.....డిటో..... గ్రూపు నెం. 4. (11 అబ్జర్ వర్ల ఇండ్లు, 19 బంట్రోతుల ఇండ్లు)	రూ. 1,48,900/-	,,	3723/-	రు. 13.00 + అ.ప. 0 26 న. పై.	12 నెలలు

1 టెండర్లు 1959 డిసెంబర్ 12 వ తేదీ సా. 3-30 గం. ల వరకు స్వీకరింపబడి అదే రోజు సా. 4 గం. లకు తెరువబడుతాయి.
2. రేట్ల పట్టికతో సహా టెండరు ఫారములు 1-12-1959 తేదీ మొదలు 7-12-1959 తేదీ (రెండు రోజులు కలుపుకొని) వరకు పైన ఆరవ నెంబరు శాలంలో పేర్కొనబడిన ఖరీదుకు విక్రయించబడతాయి. ఈ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు ఇవ్వబడదు.
3. తమ ఆదాయపు పన్ను, అమ్మకపు పన్ను, క్లియరెన్సు సర్టిఫికెట్లను దాఖలు చేసి నట్టి కాంట్రాక్టర్లు మాత్రమే ఈ పనులకు టెండర్లు ఇచ్చుటకు అర్హులు.
4 ఈ పనులు, ప్లెయిన్, రీఇన్ ఫోర్స్ మెంట్ కాంక్రీట్ విషయంలో ఇండియన్ స్టాండర్డ్స్ కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి, ఎం, డి. ఎస్. ఎస్. ననుసరించి జరుపబడ వలెను.
5. టెండర్లు ఇచ్చు సంస్థలు లోగడ అవి పూర్తి చేసిన పనుల జాబితాను ఇవ్వవలెను.

సం. సూపరింటెండింగ్ ఇంజనీర్,
ప. వ. శాఖ, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-దక్కన్.

సిర్పూరులో కార్మికుల అఘాయిత్యం

హైద్రాబాద్, నవంబర్ 20

సిర్పూరులోని సిరిసిల్క్ ఫ్యాక్టరీలోని ఉద్యోగి శ్రీ జి. ఎల్. పి. రావుపై కార్మికులు అఘాయిత్యం చేసి ఆయనను తీవ్రంగా గాయపరచినట్లు నేడిక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఇచ్చట ఎటువంటి అవాంతర సంఘటనలూ జరగకుండా చూడడానికి అధికారులు తిరిగి 144 వ సెక్షన్‌ను అమలు చేశారు.

నిన్న రాత్రి ఫ్యాక్టరీలో పని చేసి కార్మికులు తమ పని పూర్తి చేసుకొని బయటకు రాగానే కర్రలను ధరించిన ఒక మూక వారిపై దాడిచేసి గాయపరచినట్లు తెలుస్తున్నది. ఆ తరువాత ఈ మూక వారిశ్రామిక వాడపై దాడి చేసి అల్లరి చేసింది. ఫ్యాక్టరీలో రసాయని విభాగంలోని ఉద్యోగి శ్రీ జి. యల్. పి రావును ఇట్లోంచి బయటకు లాగి ఆయనను తీవ్రంగా గాయపరిచారు.

— —

వియంటైన్, నవంబర్ 19

లావోస్‌లో తాము గైకొన్న చర్యలు వ్యవస్థాజ్యసమితి లక్ష్యాలకు అనుగుణ్యంగానే ఉన్నాయని సభ్యులకు "బాగా తెలుసునని" సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్ షెల్డ్ నేడిక్కడ అన్నారు.

ఐసెన్‌హోవర్ ఇండియా పర్యటన

చెస్టర్ బౌల్స్ హర్షం

న్యూయార్క్, నవంబర్ 19

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ భారత దేశంలో పర్యటించడానికిచేసిన నిర్ణయం నతకు సంతోషాన్ని కలిగించిందని ఇండియాలో అమెరికా మాజీరాయబారి చెస్టర్ బౌల్స్ నేడిక్కడ అన్నారు.

ఆయన యూరప్, ఉత్తర ఆఫ్రికాలలో పర్యటించి నేడిక్కడకు వచ్చారు

ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలభద్రత సుస్థిరత భారత దేశంపై ఆధారపడి ఉన్నాయని బౌల్స్ అన్నారు. వచ్చే కొలది సంవత్సరాలలోనూ ఇండియా ప్రధానమైన ప్రాంతంగా పరిణమిస్తుందని ఆయన అన్నారు. భారత దేశం తృతీయ ప్రణాళికను సఫలంచేసుకొని గలిగినప్పుడే ఆసియాలో శాంతి భద్రతలకు రక్షణ ఉంటుందని ఆయన అన్నారు.

సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావించి చైనా ఈ విషయంలోరిపూర్తిగా తప్పుడు విధానాన్ని అనుసరిస్తున్నదనడంలో తనకెట్టి అనుమానంలేదనీ, గత నూరు సంవత్సరాలుగా ఈ సరిహద్దులను ఉభయ ప్రభుత్వాలూ గుర్తించాయనీ, సరిహద్దు దురాక్రమణపట్ల భారత వైఖరి ఏవిధంగా ఉంటుందో పరిశీలించడానికే చైనా ఈచర్యలకు పూనుకున్నదని ఆయన అన్నారు.

సహకార సేద్యం గురించి మళ్లీ ఇద్దరు మంత్రుల విభేదం

రాజేంద్రనగర్ గోష్ఠిలో వ్యవసాయ, సహకార మంత్రుల భిన్నాభిప్రాయాలు

హైద్రాబాద్, నవంబర్ 20

వివిధ రకాల భూములు, పంటలు వివిధ తరగతుల ప్రజల విషయంలో ప్రయోగాత్మకంగా సహకార సేద్యమును ప్రవేశపెట్టడానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ సుముఖతను వెలిబుచ్చారు. ఈ ప్రయోగాలు సత్ఫలితాలిస్తే, ఉత్పత్తులు పెరిగితే, ఇతోధిక సహకార సేద్య విధానాన్ని వ్యాపింప జేయదగునని కూడా వారన్నారు.

రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన ఫల, పుష్పముల తోటలో జరిగిన వ్యవసాయ గోష్ఠిలో వారు పైవిధంగా అన్నారు. ఈ గోష్ఠికి రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ బహదూర్, అధ్యక్షత వహించారు. భారతీయ గణాంక సంస్థ డైరెక్టర్ శ్రీ యస్. వి. అయ్యర్, మాధవ రావు అన్వారీ ప్రభృతులు కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

వచ్చీ రాని చదువులు చదువుకున్న వారికి తోడ్పడేందుకే యీ సహకార సేద్యం ప్రవేశపెట్టేట్లయితే, అది విషాదపూరితం కాగలదనీ, ఇప్పుడు భూసంస్కరణలు, సహకార సేద్యం అనే పేరుతో కొత్త సమస్యలు కొని తెచ్చుకోవడమే అవుతున్నదని శ్రీ తిమ్మారెడ్డి గారు అన్నారు. ట్రాక్టర్లు, యితర వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీగా యిస్తూ, సహకార సాగుబడిలోనికి రైతులను రావించటం మంచిదిగాదని, అంటూ వ్యవసాయానికి సంబంధించి సంతవరకు సహకార సేద్యం ప్రవేశ పెట్టడంలో అనేక చిక్కులున్నాయనీ, చేతి పరిశ్రమల విషయంలో సహకార సంవిధానం సఫలీకృతమే అవుతున్నదనీ శ్రీ తిమ్మారెడ్డిగారన్నారు.

సభాధ్యక్షులు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ మాట్లాడుతూ, తెలిసీ, తెలియక అనేక అప్రస్తుత ప్రసంగాలు చేస్తూ రాజకీయ నాయకులు వృథా కాలక్షేపం చేస్తున్నారనీ, తీవ్రంగా, ఆచరణ దృక్పథంతో సహకార సేద్య విషయాన్ని పరికించాలనీ అన్నారు

శ్రీ తిమ్మారెడ్డిగారు చేతి వృత్తులవారి విషయంలో సహకార విధానం సఫలమౌతుందన్నారు అటువంటపుడు రైతులు, వ్యవసాయం విషయంలో కూడా ఈ విధానం తప్పక సఫలమౌతుందనీ, రెంటికీ ఒకే నీతి, న్యాయం అన్వయిస్తుందనీ సహకార మంత్రిగారన్నారు.

— —

సిర్పూర్ సమితికి మంత్రి జె. వి. ప్రారంభోత్సవం

సిర్పూర్, నవంబర్ 19

సిర్పూర్ పంచాయతీ సమితికి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గత మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు శ్రమదానం చెయ్యాలనీ, విరాళాలు యివ్వాలనీ, గ్రామంలో తగాదాలు పీలయినంత వరకు గ్రామంలోనే పరిష్కరించుకుంటూ, కోర్టుల చుట్టూ తిరగటం తగ్గించుకోవాలనీ మంత్రిగారు ఉద్బోధించారు.

— —

శ్రీ గొట్టిముక్కల జగన్నాధ రాజు మృతి

విశాఖపట్టణం, నవంబర్ 20

శాసన సభ్యుడు శ్రీ గొట్టిముక్కల జగన్నాధరాజు మూడు రోజుల క్రితం తమ 74 వ ఏట మృతినొందారు.

శ్రీ రాజు అవిభక్త మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. ఈయనకు భార్య, నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

సవరణ

పి. సి. సి ఎన్నిక విషయంపై నిన్నటి దినం ప్రకటించబడిన ఒక వార్తకు సంబంధించిన శీర్షికలో '21 న' అని పడడానికి బదులు '22 న' అని పొరపాటున పడినది.

—సంపాదకుడు.

కాంగ్రెస్ సభ్యత్వ వివరాలు

ప్రదేశ్ కాంగ్రెస్ హెచ్చరిక

హైద్రాబాద్, నవంబర్ 20

వ్యక్తులు, గ్రామ, బస్తీ కాంగ్రెస్ కమిటీలు తాము జేర్పించిన కాంగ్రెస్ సభ్యత్వాలకు సంబంధించిన వివరాలను 1960 జనవరి 5వ తేదిలోపు పంపుకోవాలనీ, మండల, తాలూకా, పట్టణ సంఘాలకు తమ ప్రాంతాలకు సంబంధించిన సభ్యత్వ వివరాలను జనవరి 10వ తేదీలోగా జిల్లా కాంగ్రెస్ సంఘాలకు పంపాలనీ ఇదే విధంగా జిల్లా కాంగ్రెస్ సంఘాలు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి జనవరి 15 లోగా సభ్యత్వ వివరాలు పంపాలనీ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం వారు కాంగ్రెస్ నిబంధనావళి 4వ నిబంధన క్రింద హెచ్చరిక చేస్తున్నారు ఈ వివరాలు పంపడంలో గాని, పై సంఘాలకు కోటాలు చెల్లింపులో గాని యెలాంటి అక్రమ్రత జాప్యములు సహించబడవనీ, గడువు పొడిగింపు జరగదనీ వారు అదే ప్రకటనలో హెచ్చరిక చేశారు.

— —

ఇండియా పుట్టకురుపు పరిశోధన

నేటి వరకు సాధించిన ప్రగతిపై డాక్టర్ భాభా వివరణ

వాషింగ్టన్, నవంబర్ 18

భారత దేశంలో జరుగుతున్న పుట్టకురుపు పరిశోధన వల్ల ఆ వ్యాధిని నయం చేయవచ్చుననే ఆశ కల్గుతున్నదని ఇండియా అణుశక్తి ప్రధానాధికారి డాక్టర్ హోమీ జె భాభా వాషింగ్టన్ పోస్టు పత్రిక తరఫున జరిపిన ఇంటర్వ్యూలో చెప్పారు.

గత వారాంతంలో ఆయన అమెరికా నుండి స్వదేశానికి బయలుదేరబోయే ముందు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పోస్టు పత్రిక ఈ నెల 16 వ తేదీన ప్రచురించింది.

ఎలుకలలో కేన్సరు వ్రణాల ప్రమాణాన్ని తగ్గించ జేయగల రసాయనిక పదార్థాన్ని కనుగొనటం జరిగిందని డాక్టర్ భాభా "పోస్టు" ప్రతినిధితో చెప్పారు

ఈ రసాయనిక పదార్థాన్ని ఇంతవరకు మనుషుల మీద ప్రయోగించటం జరగలేదు. అందునేత ఇది మనుషులకేన్సర్ నయం చేస్తుందో లేదో అప్పుడే చెప్పటం కష్టం. ఏమైనా ఇది ఈ చికిత్సకు ఉపయోగ పడగలదనే నమ్మకానికి ఆస్కారం లేకపోలేదు అన్నారాయన.

దైనందిన ఉపయోగాలకు పరమాణు శక్తిని అభివృద్ధిపరచడాన్ని గురించి మాట్లాడుతూ డాక్టర్ భాభా ఆసియా, ఆఫ్రికా, ఐరోపాలలో కొత్తగా బొగ్గు, గ్యాసు నూనె గనులను కనుగొన్నంత మాత్రాన భారత దేశంలో అణు విద్యుచ్ఛక్తి ఆవశ్యకత తగ్గదు అన్నారు.

"1966 నాటికి 10 లక్షల కిలో వాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలనే మా తృతీయ పంచ వర్ష ప్రణాళిక లక్ష్యాన్ని మేము మార్పు చేసుకోము" అన్నారు డాక్టర్ భాభా.

డాక్టర్ భాభా ఈ క్రింది విషయాలు కూడా వెల్లడించారు :

1. భారత దేశపు విద్యుచ్ఛక్తి అవసరాలు ప్రతి ఐదేళ్ళకూ రెట్టింపు అవుతున్నవి.

2. అణు రియాక్టర్లకు ఇంధనం తయారయ్యే థోరియమ్ భారత దేశంలో అపారంగా ప్రపంచంలో కెల్లా హెచ్చుగా లభిస్తుంది.

3. థోరియమ్ ముడి ఖనిజం ఉపయోగించే అణు రియాక్టరు నిర్మాణానికి ఇండియాలో ప్రయోగ కార్యక్రమం జరుగుతున్నది.

డాక్టర్ భాభా నెల రోజుల పాటు అమెరికాలో వర్యటించారు. ఆయన సమితి సైన్స్ సలహా సంఘ సమావేశంలోనూ, అంతర్జాతీయ పరమాణు శక్తి సంస్థ సమావేశంలోనూ పాల్గొన్నారు. పరమాణుశక్తి రంగంలో అమెరికా భారత దేశాల మధ్య సహకారం గురించి ఆయన అమెరికా అణుశక్తి కమిషన్ అధికారులతో సమాలోచనలు జరిపారు.

— —

అతిమూత్ర రోగులకు ఆహారం

న్యూఢిల్లీ, నవంబర్ 17

ఇన్సులిన్ 20 యూనిట్లు అవసరమయ్యే అతిమూత్ర రోగులకు పాలవిరుగుడు, చిక్కుళ్ళు, మినుములతో తయారుచేసిన ఆహారం పెడితే రక్తంలో పంచదార శాతం తగ్గుతుందని మైసూర్‌లోని కేంద్ర ఆహార పరిశోధనాలయం వారు కనిపెట్టారని ఈ విషయం ధ్రువపరచడం కోసం ఇంకా పరిశీలనలు జరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ టి. బి. కర్మార్కర్ లోక్ సభలో యీ వేళ చెప్పారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

కేరళ ఎన్నికలలో రివల్యూషనరీ సోషలిస్టులు

త్రివేండ్రం, నవంబర్ 20

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఎన్నికల ఎత్తుగడకు కేంద్రపార్టీ కార్యవర్గం ఆమోదించినట్లు కేరళ పార్టీ నాయకులు శ్రీకంఠం నాయర్ నేడిక్కడ వెలిబుచ్చారు. ఢిల్లీలో జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశాలలో పాల్గొని శ్రీ నాయర్ ఈ రోజే యిక్కడకు వచ్చారు.

కాంగ్రెస్, ప్రజా సోషలిస్టు, లీగుల కూటమి తరఫున యీ పార్టీకి 8 స్థానాలలో అభ్యర్థిత్వం యిస్తామనగా రాష్ట్ర కమిటీ నిరాకరించింది. 20 స్థానాలకు పార్టీ తరఫున స్వతంత్రంగా పోటీ చేయడానికి కేరళ పార్టీ నిశ్చయించుకున్నది.

రేపు ఇక్కడకు వస్తున్న కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ ఢేబర్‌ను కలుసుకొని, ఎన్నికల వ్యవహారాలు తాను మాట్లాడ నున్నట్లు శ్రీ నాయర్ విలేఖరులకు తెల్పాడు.

— —

బెరెల్లీ, నవంబర్ 20

బెరెల్లీ జిల్లాలోని గోకరాణా దొంగల ముఠా సమూలంగా నిర్మూలించ బడినట్లు ఇక్కడకు అధికార వార్తలందినాయి.

నేడే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

అన్నారు.

పదవీ విరమణ చేస్తున్న శ్రీ పిడతలరంగారెడ్డికి ఆయన శోభాపూర్వకంగా వీడ్కోలు పలికారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆయనచెప్పుకొన దగినవిజయాలను ఎన్నిటినో సాధించారనీ, ఆయన అనుచరులు కాంగ్రెస్‌ను మరింత చైతన్యవంతమైన సంస్థగా రూపొందించారనీ శ్రీ అల్లూరి అన్నారు.

నూతన నాయకుని ఎన్నిక విషయంలో శ్రీ సంజీవ రెడ్డి వెల్లడించిన విషయాలను గూర్చి పి.ఎస్.ఎస్. విలేఖరి ఈ విధంగా వ్రాస్తున్నాడు :

రాష్ట్రంలో అనుభవం ఉన్నవారు ప్రముఖులూ అయిన నాయకులు ఈ ముఖ్యమంత్రిని నిర్ణయించే విషయంలో తనకు పూర్ణాధికారం ఇచ్చినందు వల్ల ఈ విషయంలో ఎటువంటి చిక్కు ఉండదని తాను భావిస్తున్నట్లు శ్రీ సంజీవ రెడ్డి వెల్లడించారు.

పార్టీ నాయకులు తనపై విశ్వాసాన్ని ఉంచినందుకు హర్షాన్ని ప్రకటించి, తాను ఏ నిర్ణయం చేసినా ప్రజల ప్రయోజనాలనూ, దేశ ప్రయోజనాలనూ దృష్టిలో ఉంచుకొని చెయ్యగలనని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించగానే కేరళ ఎన్నికల విషయాన్ని పరిశీలించాలని ఆయన అన్నారు.

సరిహద్దుల రక్షణ

(1వ పేజీ తరువాయి)

ఉత్తర ప్రాంతాలలోనూ దుర్గమమైన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణావశ్యకతను ఆయన వివరించినట్లు తెలుస్తున్నది. భారీ ఆనకట్ట ప్రమాదం సందర్భంలోనూ, వరదల సందర్భంలోను సైన్యాని నిర్వర్తించిన కృషిని కూడా ఆయం వివరించినట్లు తెలుస్తున్నది.

వేలం నోటీసు

సీతారాం పేటలోవున్న పశువైద్య ఆసుపత్రికి చెందిన 31 చింతచెట్ల ప్రస్తుత సీజన్ కాపు చింతకాయ 26-11-1959 తేదీ ఉదయం 11 గంటలకు ఆసుపత్రి ఆవరణలో బహిరంగ వేలము ద్వారా అమ్మబడగలదు. ఈ వేలం షరతుల వివరాలు నగరంలోని పశు సంవర్ధన శాఖ కార్యాలయముల నోటీసు బోర్డులపై పెట్టబడి వుండును. చింతచెట్లను చూడదలచుకున్నవారు ఆస్పత్రి పనిచేయు వేళల్లో వచ్చి చూడవచ్చును.

(సం.) ఎస్. ఎం. ఘాజీ,
జిల్లా వెటర్నరీ ఆఫీసర్, ఇన్‌చార్జి,
పశువైద్య ఆస్పత్రి, సీతారాంపేట, హైద్రాబాద్.

శ్రీ యోగాశ్రమము

వాల్తేరు

ఔషధములు, ఆపరేషన్‌లు లేకుండా అన్ని వ్యాధులు నివారింప బడును

వివరములు కోరువారు

0-12-0 లు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును

నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

ఒడలు పులకరింపజేసే దృశ్యాలతోను, కమ్మని సంగీతంతోను కూడిన సాంఘిక హాస్యరసప్రదమైన చిత్రం



మాటలు, పాటలు: శ్రీశ్రీ..... దర్శకత్వం: బి.ఆర్.పంతులు. విజయ రిలీజ్

నటీనటులు : శివాజీగణేశన్, చంద్రబాబు, ఎస్. వి. రంగారావు, బి. ఆర్. పంతులు, కుసుమకుమారి, బి. సరోజాదేవి

సాగర్ హైదరాబాద్ | మోహన్ నిజామాబాద్ | రామా పరంగల్

తర్వాత చిత్రం : మనోహర్-సికిందరాబాద్

(Trupix)

ప్రతి రోజూ ఒక కొత్త రికారు! ఇంకా అద్భుతంగా ప్రదర్శితమవుతోంది

జెమినీవారి మహోజ్వల సాంఘికం

పైగామ్

ఇప్పుడు ప్రదర్శించబడుతోంది

జమరుద్ హైదరాబాద్
నేడు 3 ఆటలు:
2-30, 6-15, 9-30

అజంతా సికిందరాబాద్
నేడు 3 ఆటలు:
3-00, 6-15, 9-30

అశోక్-నిజామాబాద్
లిబర్టీ-నాందేడ్
విజై-లాతూర్

(Bahar)

నేడే చూడండి! నేడే చూడండి!!

సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, బాలయ్య

సంగీతం వేణు

స్టూడియో సారథి, హైదరాబాద్

దీపక్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | శ్రీనివాస పిక్చర్ప్యాలెస్ వరంగల్

ఆటల సమయాలు : 2-30, 6-00, 9-30

[Trupix] — నవయుగ రిలీజ్ —

శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్

(ప్రయివేట్) లిమిటెడ్, కాకినాడ

రెగ్యులర్

పార్సిలు లారీ సర్వీసు

హైదరాబాద్ (ఆంధ్ర) నుంచి కటక్ (ఒరిస్సా)

ప్రస్తుతము ఆంధ్రా, ఒరిస్సా రాష్ట్రముల యందలి నలుబది ఆరు ముఖ్య వ్యాపార కేంద్రములతో కటక్ నుండి విజయవాడ వరకు నడుపబడుచున్న మా పార్సిల్ లారీ సర్వీసు, మా కాంట్రాక్టులు, శ్రేయోభిలాషులు, అభిమానుల ప్రోత్సాహముచే 20-11-1959 తేదీ నుంచి ఈ దిగువ నుదహరించిన మరి నాలుగు ముఖ్య కేంద్రములతో ఆంధ్ర ముఖ్య పట్టణమగు హైదరాబాద్ వరకు నడుపబడునని ఆనందముతో తెలియజేయుచున్నాను:

1. హైదరాబాద్ (బేగంబజార్, ఫోన్ నెం: 4933)
2. సికింద్రాబాద్ (న్యూ జనరల్ బజార్, చిత్రా సినీమా వద్ద)
3. సూర్యాపేట (ట్రయంఫ్ రోడ్డు, పోస్టాఫీసు ఎదురుగా)
4. జగ్గయ్యపేట (వెంకటేశ్వరస్వామి వీధి, నేతాజీ చౌక్)

వివరములు మా అన్ని పార్సిలు ఆఫీసులలో దొరుకును.